teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 194 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 10 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ప్రధాని మోడీవీ పచ్చి అబద్ధాలు

**మోడీ వాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్**



తెలంగాణ బ్యూరో, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలు నేరవేరుస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోడీ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. విభజన రాజకీయాలతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో

మిగతా 2 లో




# ప్రజా విజయోత్సవాలకు సర్కార్ సన్నాహాలు

**ఈ నెల 14 నుంచి డిసెంబర్ 9వ వరకు ఉత్సవాలు**

**గ్యారెంటీ పథకాలపై అవగాహన కల్పిస్తాం**

**చివరి రోజు వేలాది కళాకారులతో ప్రదర్శనలు**

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి**




కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకోబోతున్న నేపథ్యంలో ప్రజా విజయోత్సవాలను నిర్వహించేందుకు సర్కారు సిద్ధమవుతోంది. ఈ నెల 14 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు 26 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.



హైదరాబాద్, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం సచివాలయంలో జరిగింది. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. చేపట్టిన కార్యక్రమాలను, ప్రభుత్వ

మిగతా 2 లో

## 2025కు గానూ సెలవులను ప్రకటించిన ప్రభుత్వం

**27 సాధారణ సెలవులు ఉండగా, 23 ఐచ్ఛిక సెలవులు**




.. వివరాలు 2లో

తెలంగాణ బ్యూరో, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): వచ్చే ఏడాది 2025కు గానూ సెలవులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. 27 సాధారణ సెలవులు ఉండగా, 23 ఐచ్ఛిక సెలవులు ఉన్నట్లు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు.

## హైదరాబాద్లో హైడ్రా తొలగింపులు

**ఫిలింనగర్లో ఆక్రమ కట్టడాలపై స్థానికుల ఫిర్యాదు**



హైదరాబాద్, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో రోడ్లను ఆక్రమించి కట్టిన షాపులు, షెడ్లను శనివారం హైడ్రా అధికారులు తొలగించారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఫిల్మ్ నగర్ లోని ఆక్రమణలను హైడ్రా

మిగతా 2 లో



## డిసెంబర్ చివరి లోపు రూ.2లక్షల రుణమాఫీ

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ప్రకటన**

తెలంగాణ బ్యూరో, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ముఖ్యంగా డిసెంబర్ చివరి లోపు రూ.2లక్షల రు-ణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తాజాగా ఆయన మీడియా

మిగతా 2 లో

## ప్రారంభమైన ఇంటింటి సర్వే

**గవర్నర్ వివరాల సేకరణతో అధికారులు సర్వేకు శ్రీకారం**



హైదరాబాద్, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సామాజిక సాధికారత కోసం ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా కుటుంబాల వివరాలను నమోదు చేసే ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి ప్రజల వివరాలు సేకరిస్తున్నారు. అయితే ఈ ప్రక్రియలో ముందుగా ఉదయం రాజ్‌భవన్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

మిగతా 2 లో

## చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడనున్న రోజు ఇది

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి**



తెలంగాణ బ్యూరో, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): కులగణన కార్యక్రమం చేపట్టిన శనివారం రోజు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కులగణన కార్యక్రమం చేపట్టంపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ట్విట్టర్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ పోస్టుపై స్పందించిన రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీనిపై ఆయన తెలంగాణ నేడు కులాల సర్వే గణన ప్రారంభంతో విప్లవ యాత్ర కు శ్రీకారం చుట్టిందని వ్యాఖ్యానించారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ వాగ్దానం ప్రకారం తెలంగాణలో అన్ని బలహీన వర్గాలకు సామాజిక న్యాయం సాకారం

మిగతా 2 లో



## 11 నెలల్లో ఏం కోల్పోయారో ప్రజలకు అర్థం అయింది

**బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్**

హైదరాబాద్, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు పూర్తయిందని ఈ 11 నెలల్లో ఏం కోల్పోయారో ప్రజలకు అర్థం అయిందని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. శనివారం ఎర్రవెల్లిలోని ఆయన ఫామ్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలని సూచించారు. కొందరికి

మిగతా 2 లో




## కాంగ్రెస్ పార్టీ పై ప్రధాని మోడీ తీవ్ర విమర్శలు

**రాష్ట్రాలను ఆర్థిక వనరులుగా వాడుకుంటోందని ఆరోపణలు**

న్యూ ఢిల్లీ, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ పై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర విమర్శలు గుప్పించారు. తన పాలనలో ఉన్న రాష్ట్రాలను ఆ పార్టీ

మిగతా 2 లో



## 3నెలలు ఆలస్యంగా పూర్తి కానున్న అయోధ్య పనులు

అయోధ్య, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): అయోధ్య రామమందిర నిర్మాణ పనులు మూడు నెలలు ఆలస్యంగా పూర్తికానున్నాయి. 2025 జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ కూలీల కొరత కారణంగా అది సాధ్యమయ్యే అవకాశాలు లేవని ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర

మిగతా 2 లో

## ఈనెల 14న ఉస్మానియా ఆసుపత్రి, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శంకుస్థాపన

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటన**



హైదరాబాద్, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): ఉస్మానియా ఆసుపత్రి, స్పోర్ట్స్ యూనివర్సిటీకి ఈనెల 14న శంకుస్థాపన చేయ-ంబోతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై ఈనెల 14 నుంచి విజయోత్సవాలు నిర్వహించబోతున్న విషయం తెలిసిందే. ఈ ఉత్సవాల నిర్వహణపై

మిగతా 2 లో



## తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జల వివాదం

**ఇరిగేషన్ అధికారుల మధ్య మళ్లీ ఘర్షణ**

**తెలంగాణ అధికారులను ఏపీ అధికారులు అడ్డుకోవడంతో గొడవ**

తెలంగాణ బ్యూరో, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జల వివాదం తలెత్తింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారుల మధ్య మళ్లీ ఘర్షణ చోటు

మిగతా 2 లో



## దళితబంధు నిధులు విడుదలకై పోరాడుతూనే ఉంటా

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం**

**రెండో విడుత నిధుల కోసం కౌశిక్ రెడ్డి నిరసన**

2

# ప్రజా విజయోత్సవాలకు సర్కార్ సన్నాహాలు

**మొదటి పేజీ తరువాయి**
విజన్ ను తెలియచేసేవిధంగా ప్రోగ్రామ్స్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ 26 రోజుల కార్యక్రమాల్లో ప్రభుత్వ గ్యారెంటీ పథకాలైన మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 లేక్ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విధ్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇందిరా మహిళా శక్తి తదితర పథకాలతోపాటు, ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చైతన్య పరుస్తామని తెలిపారు. ఇప్పటికే 50 వేల ఉద్యోగాలను ఇచ్చామని, దాదాపు రూ. 18 వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాల మాఫీ చేయడంతోపాటు మహిళా సంఘాలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందచేశామని గుర్తు చేశారు. నెహ్రూ జయంతి సందర్భంగా ఉత్సవాలను ప్రారంభిస్తామని చెప్పారు. చివరి రోజైన డిసెంబర్ 9 న హైదరాబాద్ నగరంలో వేలాది మంది కళాకారులతో ప్రదర్శనలు, లేజర్ షోలు, క్రాకర్స్ ప్రదర్శన తదితర కార్యక్రమాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ మధ్యకాలంలో టీజీపీఎస్సీలో ఎంపికైన గ్రూప్ 4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందిస్తామన్నారు. వివిధ శాఖలకు సంబందించిన పాలసీ విధానాలను ప్రకటిస్తామని వివరించారు. పలు కంపెనీలతో పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం, స్పోర్ట్ యూనివర్సిటీకి ఫౌండేషన్,16 నర్సింగ్ కళాశాలలు, 28 పారా మెడికల కళాశాలల ప్రారంభోత్సవం, ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు. కొత్తగా రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభిస్తామన్నారు. పోలీస్ శాఖ ద్వారా డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలు, డాగ్ షోలు, పోలీస్ బ్యాండ్ ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమాలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని సంబంధిత శాఖల కార్యదర్శులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేకే, వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజాల, ప్రజాకవి జయరాజ్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ముఖ్య కార్యదర్శులు రవీ గుప్త, క్రిస్టినా జోంగ్తు, ఎం శ్రీధర్, కార్యదర్శి దాసరి హరిచందన, లోకేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## 11 నెలల్లో ఏం కోల్పోయారో ప్రజలకు అర్థం అయింది

**మొదటి పేజీ తరువాయి**
లాభం చేయాలనే ఉద్దేశంతో పేదల పొట్ట కొట్టొద్దని అన్నారు. సమాజాన్ని నిలబెట్టి నిర్మాణం చేయాలని సూచించారు. కూలగొడుతామంటూ పిచ్చి పిచ్చిగా మాట్లాడొద్దు అని అన్నారు. మాకూ మాటలు వచ్చు ఇవాళ మొదలు పెడితే రేపటి వరకు మాట్లాడగలుగుతా అని కేసీఆర్ స్పష్టం చేశారు. అధికారం ఉంది కదా అని ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం కరెక్ట్ కాదని అన్నారు. అక్రమ అరెస్ట్‌లకు భయపడేది లేదని తెలిపారు. ప్రజలు ఒక మంచి బాధ్యత అప్పగించారని ముందు దానిని సక్రమంగా నిర్వర్తించాలని చెప్పారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను దుర్వినియోగం చేయొద్దని సూచించారు. రౌడీ పంచాయితీలు చేయడం మాకు కూడా వచ్చని అన్నారు. అధికారం ఇచ్చింది కూల్చడానికి కాదని నిర్మించడానికి అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరూత్సాహ పడొద్దని అందరూ కష్టపడి పనిచేయాలని కోరారు. అతి త్వరలో మళ్లీ మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు 100 శాతం బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని అన్నారు.

## దళితబంధు నిధులు విడుదలకై పోరాడుతూనే ఉంటా



హుజురాబాద్, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): హుజురాబాద్ నియోజకవర్గంలోని నా దళితబిడ్డలకు రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతూనే ఉంటాను అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు రెండో విడుత నిధుల కోసం దళిత సోదరులతో కలిసి పాడి కౌశిక్ రెడ్డి నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి దాడికి పాల్పడ్డారు. దీంతో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చేరిన కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ నా చేయి విరగ్గొట్టినా పర్వా లేదు.. నన్ను చంపినా పర్వాలేదు.. కానీ నా దళిత బిడ్డలకు మాత్రం దళితబంధు ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణలోని దళిత బిడ్డలకు కేసీఆర్ దళితబంధు ఇస్తే.. ఈ రేవంత్ రెడ్డి రూ. 12 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడు. నీవు ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగితే ఈ విధంగా దాడులు చేయిస్తావా..? లాఠీఛార్జ్ చేయిస్తావా..? అని రేవంత్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. నన్ను హత్య చేసేందుకు కుట్ర చేశారు. పోలీసుల కుట్రలను నా దళిత సోదరులు అడ్డుకున్నారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాత నన్ను హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దళిత సోదరులే ఇవాళ నా ప్రాణాలను కాపాడారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జల వివాదం

**మొదటి పేజీ తరువాయి**
చేసుకుంది. నాగార్జునసాగర్ మీటర్ రీడింగ్ కోసం వెళ్లిన తెలంగాణ అధికారుల బృందాన్ని ఏపీ ఇరిగేషన్ అధికారులు అడ్డుకోవడంతో గొడవ జరిగింది. రైట్ కెనాల్ వద్ద మీకేం పనంటూ తెలంగాణ అధికారులను ఆంధ్రప్రదేశ్ అధికారులు అడ్డుకున్నారు.ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య ఈ విషయమై వాగ్వాదం జరిగింది. ఏపీ అధికారుల తీరుపై కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(కేఆర్ఎంబీ)కి తెలంగాణ ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేశారు. కాగా, గత ఏడాది తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏపీ, తెలంగాణ మధ్య జల ఘర్షణలు జరిగాయి. దీంతో ఏపీ, తెలంగాణల్లో రెండు వైపులా ఆయా ప్రభుత్వాలు భారీగా పోలీసులను మోహరించాయి.

## 2025కు గానూ సెలవులను ప్రకటించిన ప్రభుత్వం

తెలంగాణ బ్యూరో, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): వచ్చే ఏడాది 2025కు గానూ సెలవులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. 27 సాధారణ సెలవులు ఉండగా, 23 ఐచ్ఛిక సెలవులు ఉన్నట్లు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు.

సాధారణ సెలవులు 2025
1. నూతన సంవత్సరం- 1 జనవరి 2025 బుధవారం
2. భోగి 13 జనవరి 2025- సోమవారం
3. సంక్రాంతి 14 జనవరి 2025- మంగళవారం
4. రిపబ్లిక్ డే 26 జనవరి 2025- ఆదివారం
5. మహా శివరాత్రి 26 ఫిబ్రవరి- బుధవారం
. 6.. హెూళీ 14 మార్చి 2025- శుక్రవారం
7. ఉగాది 30 మార్చి 2025- ఆదివారం
8. రంజాన్ 31 మార్చి 2025- సోమవారం
9. రంజాన్ మరుసటిరోజు 1 ఏప్రిల్ 2025- మంగళవారం
10. బాబు జగ్జీవన్ రాం జయంతి 5 ఏప్రిల్ 2025- శనివారం
11. శ్రీరామనవమి 6 ఏప్రిల్ 2025- ఆదివారం
12. అంబేద్కర్ జయంతి 14 ఏప్రిల్ 2025- సోమవారం
13. గుడ్ ఫ్రైడే 18 ఏప్రిల్ 2025- శుక్రవారం
14. బక్రీద్ 7 జూన్ 2025- శనివారం
15. మోహర్రం 6 జులై 2025- ఆదివారం
16. బోనాలు 21 జులై 2025- సోమవారం
17. స్వాతంత్ర్య దినోత్సవం 15 ఆగస్ట్ 2025- శుక్రవారం
18. శ్రీ కృష్ణాష్టమి 16 ఆగస్ట్ 2025- శనివారం
19. వినాయక చవితి 27 ఆగస్ట్ 2025- బుధవారం
20. ఈద్ మిలాద్ ఉన్ నబి 5 సెప్టెంబర్ 2025- శుక్రవారం
21. బతుకమ్మ ప్రారంభం 21 సెప్టెంబర్ 2025- ఆదివారం
22. గాంధీ జయంతి/దసరా 2 అక్టోబర్ 2025- గురువారం
23. దసరా మరుసటిరోజు 3 అక్టోబర్ 2025- శుక్రవారం
24. దీపావళి 20 అక్టోబర్ 2025- సోమవారం
25. 25. కార్తీకపూర్ణిమ, గురునానక్ జయంతి 5 నవంబర్ 2025- బుధవారం
26. క్రిస్టమస్ 25 డిసెంబర్ 2025- గురువారం
27. బాక్సింగ్ డే 26 డిసెంబర్ 2025- శుక్రవారం

2025లో ఐచ్ఛిక సెలవుల జాబితా
1. హజ్రత్ అలీ జయంతి (సంక్రాంతి సందర్భంగా జనరల్ హాలిడే) - 14 జనవరి, మంగళవారం
2. కనుమ- 15 జనవరి, బుధవారం
3. షాబ్ ఈ మిరాజ్ 28 జనవరి, మంగళవారం
4. శ్రీ పంచమి- 3 ఫిబ్రవరి, సోమవారం
5. షాబ్ ఈ బరాత్- 14 ఫిబ్రవరి, శుక్రవారం
6. షహదత్ హజ్రత్ అలీ 21 మార్చి, శుక్రవారం
7. జుమాతుల్ వాదా, షాబ్ ఈ ఖదర్ - 28 మార్చి, శుక్రవారం
8. మహవీర్ జయంతి- 10 ఏప్రిల్, గురువారం
9. తమిళ న్యూ ఇయర్ (అంబేద్కర్ జయంతి జనరల్ హాలిడే) - 14 ఏప్రిల్, సోమవారం
10. బసవ జయంతి- 30 ఏప్రిల్, బుధవారం
11. బుద్ధ పూర్ణిమ- 12 మే, సోమవారం
12. ఈద్ ఈ గాధీర్ 15 జూన్, ఆదివారం
13. రథయాత్ర- 27 జూన్, శుక్రవారం
14. 9వ మొహర్రం (1446%౧%)- 5 జులై, శనివారం
15. వరలక్ష్మీ వ్రతం- 8 ఆగస్ట్, శుక్రవారం
16. శ్రావణ పూర్ణిమ/ రాఖీ పూర్ణిమ- 9 ఆగస్ట్, శనివారం
17. పార్సీ న్యూ ఇయర్ -15 ఆగస్ట్, శుక్రవారం
18. దుర్గాష్టమి- 30 సెప్టెంబర్, మంగళవారం
19. మహర్ణవమి- 1 అక్టోబర్, బుధవారం
20. యాజ్ దహమ్ షరీఫ్, 4 అక్టోబర్, శనివారం
21. నరక చతుర్దశి- 19 అక్టోబర్, ఆదివారం
22. హజ్రత్ సయ్యద్ మహ్మద్ జువన్ పురి మహిది- 16 నవంబర్, ఆదివారం
23. 23. క్రిస్టమస్ ఈవ్- 24 డిసెంబర్, బుధవారం

## 3నెలలు ఆలస్యంగా పూర్తికానున్న అయోధ్య పనులు

**మొదటి పేజీ తరువాయి**
మిశ్రా వెల్లడించారు. అవసరమైన దాని కంటే 200 మంది తక్కువ కూలీలతో ప్రస్తుతం పనులు జరుగుతున్నాయన్నారు. ఈనేపథ్యంలో 2025 సెప్టెంబరు నాటికి రామమందిరం పనులన్నీ పూర్తయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. "రామమందిరం మొదటి అంతస్తులోని కొన్ని రాళ్లు పలుచగా, బలహీనంగా ఉన్నాయి. కట్టడం మన్నిక కోసం వాటిని కొత్త రాళ్లతో రీప్లేస్ చేయించాలని ఆలయ నిర్మాణ కమిటీ యోచిస్తోంది అని నృపేంద్ర మిశ్రా చెప్పారు. రామ మందిరానికి సరిహద్దు గోడ నిర్మాణం కోసం దాదాపు 8.5 లక్షల క్యూబిక్ ఫీట్ల 'రెడ్ బన్సీ పహార్‌పూర్' రాళ్లను తెప్పించామన్నారు. అయితే కూలీల కొరత కారణంగా వెంటనే ఆ పనులను మొదలుపెట్టలేక పోతున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవలే జరిగిన ఆలయ నిర్మాణ కమిటీ సమావేశంలో ఆడిటోరియం, సరిహద్దు గోడ, ప్రదక్షిణ మార్గం నిర్మాణ పనులపై సమీక్షించామన్నారు. అయోధ్య రాముడి గర్భగుడితో పాటు మందిరం ప్రాంగణంలోని ఆరు ఆలయాల్లో ఏర్పాటు చేయాల్సిన పలు విగ్రహాలు రాజస్థాన్‌లోని జైపూర్‌లో తయారవుతున్నాయని అవి డిసెంబరుకల్లా అయోధ్యకు చేరుతాయని నృపేంద్ర మిశ్రా వెల్లడించారు. ఆయా విగ్రహాల ఎంపిక, అమరికలపై తదుపరిగా నిర్ణయం తీసుకుంటామన్నారు.



## ప్రధాని మోడీవీ పచ్చి అబద్ధాలు

**మొదటి పేజీ తరువాయి**
పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల మీటింగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోడీ అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. రైతులపై ప్రధాని మోడీ వేసిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాక ఆయన పోస్ట్ డిలీట్ చేశారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. హామీల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయని మహాయతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అంటే శివాజీ మహారాజ్ గుర్తుకు వస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమిని గెలిపించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## హైదరాబాద్లో హైడ్రా తొలగింపులు



**మొదటి పేజీ తరువాయి**
జేసీబీతో కూల్చివేసింది. ఫిలింనగర్ లో రోడ్డును ఆక్రమించి నిర్మించిన కట్టడాలపై స్థానికుల ఫిర్యాదు చేశారు. దీంతో ఫిలింనగర్ లోని లేఅవుట్ ను హైడ్రా అధికారుల పరిశీలించారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు జరిగినట్టు జీహెచ్ఎంసీ అధికారులు గుర్తించారు. ఇంటి ప్రహారీ గోడ, రేకుల షెడ్డును జీహెచ్ఎసీ, హైడ్రా అధికారులు కూల్చివేశారు. కూల్చివేతల వెంటనే అక్కడ శిథిలాను తొలగించారు. జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ శ్రీ అనురాగ్ జయంతితో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడి వెంటనే ఆ ప్లేస్ లో రోడ్డు నిర్మించాలని కోరారు.

## డిసెంబర్ చివరి లోప్పు రూ.2లక్షల రుణమాఫీ

సమావేశంలో మాట్లాడారు. రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కొంటామని పేర్కొన్నారు. ఎవ్వరూ అధైర్య పడకూడదని భరోసానిచ్చారు. పంటలకు మద్దతు ధర కల్పిస్తామని హామి ఇచ్చారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతామన్న ఆయన డిసెంబర్ నెలాఖరు లోపు రూ.13వేల కోట్ల పెండింగ్ బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. రైతులందరికీ రుణమాఫీ పూర్తయ్యేంత వరకు విశ్రమించేదే లేదని తెలియజేశారు. అన్ని పంటలకు ప్రభుత్వం మరోవైపు గ్రూపు-1 అభ్యర్థులకు డిసెంబర్ నెలలో నియామక పత్రాలు అందజేస్తామని వెల్లడించారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

## కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోడీ తీవ్ర విమర్శలు

**మొదటి పేజీ తరువాయి**
ఆర్థిక వనరులుగా వాడుకుంటోందని ఆరోపించారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం రాజకుటుంబానికి ఏటీఎం గా మారుతోందని మండిపడ్డారు. మహారాష్ట్రలోని అకోలా లో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ఆయన ప్రసంగించారు. మహారాష్ట్రను కాంగ్రెస్ ఏటీఎంగా మారనివ్వబోమని స్పష్టం చేశారు. దేశం ఎంత బలహీనంగా మారితే కాంగ్రెస్ అంత బలపడుతుందని వారికి తెలుసు, అందుకే వివిధ కులాల మధ్య కాంగ్రెస్ విభేదాలు సృష్టిస్తోందని ఆరోపించారు. దాని వల్ల ప్రయోజనం పొందాలని చూస్తోందని ఫైర్ అయ్యారు. రాష్ట్రంలోని ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి అవినీతి మయంగా మారిందని ఆరోపించారు. వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు పర్యాయపదంగా ఉందని అభివర్ణించారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని, కోర్టును గానీ, దేశ మనోభావాలను పట్టించుకోవడం లేదన్నారు. 'నవంబర్ 9 తేదీ చాలా చారిత్రాత్మకమైంది. ఎందుకంటే 2019లో ఇదే రోజున దేశ అత్యున్నత న్యాయస్థానం రామాలయం పై తీర్పునిచ్చింది. ఈ తీర్పు తర్వాత అన్ని మతాలకు చెందిన ప్రజలు ఎంతో సున్నితత్వాన్ని ప్రదర్శించారు అని వ్యాఖ్యానించారు. ప్రజల్లో దేశ భక్తి పెరగడమే దీనికి కారణమని నొక్కి చెప్పారు.

## ప్రారంభమైన ఇంటింటి సర్వే

**మొదటి పేజీ తరువాయి**
వివరాల సేకరణతో అధికారులు ఇంటింటి సర్వేకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలోనే రాజ్ భవన్ కి వెళ్లిన అధికారులు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కార్యాలయంలో ఆయన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ తెలిపిన వివరాలను ప్రభుత్వ ఫారమ్ లో సమగ్రంగా నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రణాళికా విభాగం ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, జిల్లా కలెక్టర్ అనుదీప్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. కాగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమాన్ని ఈ నెల 6 న ప్రారంభించారు. ఇందులో ఎన్యూమరేటర్లు మూడు రోజుల పాటు తాము వివరాలు సేకరించాల్సిన గృహాలపై స్టిక్కర్లు వేశారు. శనివారం నుంచి ఆయా గృహాల వివరాలను నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించారు.

## చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడనున్న రోజు ఇది

**మొదటి పేజీ తరువాయి**
కానుందని స్పష్టం చేశారు. ఇక శనివారం రోజు (నవంబర్ 09)చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని చెప్పారు. అంతేగాక సామాజిక న్యాయం కోసం తదుపరి తరం కార్యక్రమాలు, విధానాలలో భారతదేశంలో అగ్రస్థానంలో ఉండేలా తాము రాబోయే రోజుల్లో తీవ్రంగా కృషి చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. కాగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణనపై స్పందిస్తూ.. తెలంగాణలో కుల గణన ప్రారంభమైందని, రాష్ట్రంలోని ప్రతి వర్గాల అభివృద్ధికి సంబంధించిన విధానాలను రూపొందించడానికి తాము దీని నుండి పొందిన డేటాను ఉపయోగిస్తామని అన్నారు. అంతేగాక త్వరలో మహారాష్ట్రలో కూడా ఇదే జరగనుందని, పార్లమెంట్ లో కుల గణనను ఆమోదించి, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం అడ్డుగోడలను బద్దలు కొడతామని రాసుకొచ్చారు.

## ఈనెల 14న ఉస్మానియా ఆసుపత్రి, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శంకుస్థాపన

**మొదటి పేజీ తరువాయి**
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. ఉత్సవాల్లో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. 28 పారా మెడికల్ కాలేజీలు, 16 నర్సింగ్ కాలేజీలు ప్రారంభిస్తామని అన్నారు. అంతేకాదు ఈ ఉత్సవాల్లోనే గ్రూపు-4 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇస్తామని ప్రకటించారు. పెట్టుబడులపై పలు కంపెనీలతో ఒప్పందాలు సైతం చేసుకోబోతున్నట్లు అన్నారు. డిసెంబర్ 9వ తేదీన హైదరాబాద్‌లో భారీగా ప్రజా విజయోత్సవాలు ఉంటాయని తెలిపారు.



తీన్మార్
తెలుగు దినపత్రిక

# కులగణనపై కాంగ్రెస్ ఆశలు

దేశ రాజకీయాలు కుల, మతం మధ్య నలిగిపోతున్నాయి. బీజేపీ చేస్తున్న హిందూత్వ రాజకీయాలకు కులం ద్వారానే కౌంటర్ ఇస్తేనే వర్కవుట్ అవుతుందన్న నిర్ణయానికి వచ్చిన రాహుల్ గాంధీ తమ పార్టీ సింగిల్ ఎజెండాగా కులగణనను తీసుకుని దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కులగణనను ప్రతిష్టాత్మకంగా చేయిస్తున్నారు. తెలంగాణలో కులగణన ప్రారంభించే ముందు వచ్చి ఆయన ఇచ్చిన సందేశం ఈ విషయాన్ని క్లియర్ చేస్తోంది. కులగణన చేసి రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తామని ఆయన చెప్పడం ఈ వ్యూహంలో భాగం అనుకోవచ్చు. స్వతంత్ర భారతావనిలో జరిగిన ఏ ఎన్నికలను చూసుకున్నా రాజకీయ పార్టీల రాజకీయం, ఎన్నికల వ్యూహాలు మొత్తం కులం ప్రకారమే ఉంటాయి. స్వాతంత్రం వచ్చిన మొదట్లో కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాల నుంచి మద్దతు ఉండేది.రాను రాను కాంగ్రెస్ కేవలం ముస్లింలు, దళితల మద్దతునే నిలబెట్టుకోగలిగింది. నిజానికి చాలా రాష్ట్రాల్లో ఈ వర్గాలు కూడా వేరే పార్టీల వైపు వెళ్లిపోయాయి. యూపీ వంటి రాష్ట్రాల్లో అసలు కాంగ్రెస్ కు ఓటు బ్యాంక్ లేకుండా పోయింది. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ కనీసం వంద లోక్ సభ సీట్లు గెల్చుకోవడమే ఓ పెద్ద సవాల్ గా మారింది. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా తమ పార్టీని వదిలేసిన కులాలను ఆకట్టుకోవడానికి ఇప్పుడుకొత్తగా ప్రయత్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాంటి అస్త్రమే కులగణన. దేశంలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. రిజర్వేషన్లపై యాభై శాతం పరిమితి ఉంది. అందుకే చాలా రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించి చేతులు దులిపేసుకుంటున్నాయి. ఇదే అంశాన్ని పట్టుకున్న రాహుల్ గాంధీ ..తాము అధికారంలోకి వస్తే పార్లమెంట్ చట్టం ద్వారా రిజర్వేషన్ల పరిమితి ఎత్తేసి కులగణన చేపట్టి అందిరకీ అవకాశాలు కల్పిస్తామని అంటోంది. రాహుల్ గాంధీ ఈ వాదనను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. కులాల పరంగా అందరికీ అవకాశాలు కల్పిస్తామని రాహుల్ గాంధీ అంటున్నారు. దేశంలోని అన్ని వ్యవస్థల్లో కుల వివక్ష ఉందన్నారు. రాజకీయ న్యాయవ్యవస్థల్లో ఉందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలోని పారిశ్రామికవేత్తల్లో ఎస్సీ, ఎస్టీ, గిరిజన కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని ప్రతిభ ఉన్నప్పటికీ వారికి పాలనా వ్యవస్థలో భాగస్వాములయ్యే అవకాశం కింది కులాలకు రావడం లేదన్నారు. అందువల్లే తాము కులగణన చేపట్టామని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపడుతున్న కులగణన అంటే అది కేవలం కులాల లెక్కలు కాదు. ప్రభుత్వ విధానాల రూపకల్పనకు పునాది అని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. మేము దేశాన్ని చీల్చాలని ప్రయత్నం చేస్తున్నాం అంటున్నారని...దేశంలో సంపదను ఎవరి వాటా వారికి ఇవ్వడం దేశాన్ని చీల్చడమా అని రాహుల్ ప్రశ్నించారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రశ్నలు తయారు చేయాలని రాహుల్ సూచించారు. కులగణన చేసినంత మాత్రాన సరిపోదు. వివిధ కులాల మధ్య సంపద పంపిణీ ఎలా ఉందో అధ్యయనం చేయాలి. అదేవిధంగా బ్యూరోక్రసీ, జ్యుడిషియరీ, మీడియాలో ఓబీసీలు, దళితులు, కార్మికుల భాగస్వామ్యం ఎంతుందో కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. అందుకే కులగణన చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన జరుపుతుందని, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తుందని స్పష్టంచేశారు బీసీ వర్గాలను ప్రధానంగా ఆయన టార్గెట్ చేసుకున్నారు. ప్రతి వర్గం తమ జనాభాఎక్కువ ఉందని తమకు ఇంకా ఎక్కువ అవకాశాలు రావాల్సి ఉందని అనుకుంటూ ఉంటారు. ఖచ్చితంగా రాహుల్ అదే పాయింట్ ను పట్టుకున్నారు. తెలంగాణ కులగణనలో వచ్చే ఫలితాలతో అధికారికంగా రిజర్వేషన్లు కల్పించలేకపోవచ్చు కానీ అనధికారికంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించి తాము చిత్తశుద్ధితో ఉన్నామని నిరూపించి.. దేశవ్యాప్తంగా ఈ మోడల్ చూపించాలని అనుకుంటున్నారు. మరో వైపు తెలంగాణలో గత 5 ఏళ్లలో రుణాలు తీసుకుని ఉంటే.. ఏ అవసరం కోసం తీసుకున్నారు.. ఎక్కడి నుంచి తీసుకున్నారు..? వంటి వివరాలు పార్ట్-2లో పొందుపరిచారు. కుటుంబ సభ్యులందరి మొత్తం స్థిర, చరాస్తులతో ఇంటికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తారు. వ్యవసాయ భూములు ఉంటే.. ధరణి పాస్‌బుక్ నంబర్‌తో పాటు భూమి రకం, నీటిపారుదల వనరు, కౌలు సాగుభూమి తదితర వివరాలను సేకరిస్తారు. చివరగా ఎన్యూమరేటర్‌కు అందించిన సమాచారం నిజమని ప్రకటిస్తూ కుటుంబ యజమాని సంతకం చేయాల్సి ఉంటుంది.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చింది..కాంగ్రెస్ పార్టీ. కులగణన చేస్తామంటూ తన మేనిఫెస్టోలో కూడా ప్రకటించింది. అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో తీర్మానం చేయడమే గాక, కులగణనకు 150 కోట్లరూపాయలు కేటాయిస్తూ జీవోకూడా జారీ చేసింది రేవంత్ సర్కారు. ఈ సర్వేతో పెనుమార్పులొస్తాయని ప్రభుత్వం చెబుతుంటే..విపక్షాలు మాత్రం పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్వే ఎలా సాగబోతోంది? చివరికేం తేలబోతోంది? అన్నది పక్కన పెడితే సర్వే నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాక ఆసక్తికరంగా మారింది. మొత్తంగా కులంతో బలపడాలని కాంగ్రెస్ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ప్రజలు ఎంత వరకూ నమ్ముతారో మరి !

# కలెక్టర్లు ఎనుమరెటర్ లతో విస్తృతంగా మాట్లాడాలి

**- మంత్రులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వండి**
**- దేశం మొత్తం తెలంగాణను గమనిస్తుంది**
**- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వీడియో కాన్ఫరెన్స్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఏనుమరెటర్లతో విస్తృతంగా మాట్లాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడారు. ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి పాల్గొన్నారు. నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజల నుంచి అనేక సందేహాలు వ్యక్తమవుతుంటాయి, కలెక్టర్లు ఎనుమరెటర్ ల తో ఎప్పటికప్పుడు మాట్లాడితే ప్రజల సందేహాలు ఏంటో వెను వెంటనే తెలుసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రజల సందేహాలను కలెక్టర్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజల అనుమానాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కువ సార్లు సర్వేలో భాగస్వాములు అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా పెద్ద కార్యక్రమం, ఇలాంటి కార్యక్రమాన్ని ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్న అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. క్వశ్చనీర్ పకడ్బందీగా రూపొందించారు, ఎనిమరేటర్లకు బాగా శిక్షణ ఇచ్చారు, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమం ఇది.. మనం చూపే నిబద్ధతపైనే ఈ సర్వే విజయవంతం అవడం ఆధారపడి ఉంటుంది అన్నారు. యావత్ దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న కుటుంబ సర్వేను గమనిస్తుందని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే గొప్పగా ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు ప్రతి చిన్న విషయం కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. సర్వేపై కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలోని అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంత కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా యితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ క్షేత్రస్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమైన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే లో భాగంగా ప్రతి ఎన్యుమరేటర్ ప్రతి కుటుంబం యొక్క ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చెయ్యాలని ఆదేశించారు. సర్వేలో ప్రజల నుండి వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సేకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఎటువంటి పొరపాట్లుకి తాగు లేకుండానమోదు చేయాలని సూచించారు. సేకరించిన సమాచారాన్ని గోప్యతగా ఉంచాలని అన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ సేకరించిన సమాచారం వారికి కేటాయించిన కేంద్రాల వద్ద డేటా ఎంట్రీ ఆపరేటర్ ద్వారా సమాచారాన్ని నిర్దిష్ట సమయంలో ఆన్లైన్ చేయాలని ఆదేశించారు.సూపర్ వైజర్లు మధ్యాహ్నం నుంచి క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షించాలన్నారు. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, భూమి, రుణాలు, వ్యవసాయం, స్థిరాస్తి, రేషన్ సహా పలు అంశాలపై ఎన్యుమరేటర్లు ఖచ్చితమైన వివరాలు సేకరించిందన్నారు. సర్వే సమయంలో ఆధార్, ధరణి పాస్‌బుక్, పాన్, రేషన్ కార్డు, సెల్‌ఫోన్ నంబర్లు కూడా నమోదు చెయ్యాలి, కాబట్టి ఆయా పత్రాలు దగ్గర పెట్టుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి అని అన్నారు. ఒక్కో కుటుంబ వివరాల సేకరణకు 10-20 నిమిషాలు పట్టే అవకాశం ఉన్నందున పత్రాలు దగ్గర పెట్టుకుంటే ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు వివరాలు చెప్పడం సులభం అవుతుందని, మొత్తం వివరాలు పూర్తయ్యాక తాను చెప్పిన వివరాలన్నీ నిజమేనని ప్రకటిస్తున్నట్లుగా కుటుంబ యజమాని సంతకం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఓ సంజీవరావు, కలెక్టరేట్ ఏవో రమాదేవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలన చేతకాక.. పాపపు మాటలు మాట్లాడుతుల్లు

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**





హనుమకొండ, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ నాయకుల దిగజారుడు మాటలకు నిరసన బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిరసన కార్యక్రమాన్ని శనివారం సాయంత్రంకాళోజీ సెంటర్ వద్ద దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం మాజీ కుడా చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, సుందర్ రాజ్ యాదవ్ గారితో కలిసి మీడియాతో మాట్లాడారు. గ్యారంటీలు ఇవ్వలేక.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుండ్రు, తెలంగాణకు బ్రాండ్ ఇమేజ్ బీఆర్ఎస్ తెస్తే బ్యాడ్ ఇమేజ్‌ను కాంగ్రెస్ తీసుకొస్తుంది. కాంగ్రెస్ అన్యాయాలను, హామీలను అడుగుతుంటే అక్కసుతో కేసుల పాలు చేయాలని చూస్తున్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన మహనీయుడు ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆకాశం పై ఉమ్ము వేయడమే, చేతనైతే ప్రజలకు మంచి చేయాలే తప్ప మహనీయుడు, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో ఉంచి న నాయకుడి చావు కోరుకోకూడదు. మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు, పేదల ఇండ్ల కూల్చివేతలకు మాత్రమే వ్యతిరేకం, మూసి మురికి అంతా కాంగ్రెస్ నాయకుల నోట్లోనే ఉంది. రాష్ట్రం సాధించిన నేతపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్న తీరును ప్రజాస్వామ్యవాదులు తప్పుపడుతున్నారు. ప్రజలు అడ్డుకుంటే వారిపై బుల్డోజర్లు ఎక్కిస్తారా, నల్గొండ ఫ్లోరాయిడ్ బాధితుల బాధలను తీర్చింది కేసీఆర్, కాంగ్రెస్ అంటేనే కుమ్ములాటలు, కుర్చీలకై ఆరాటాలు, కూల్చివేతలు అన్న తీరుగా తయారైంది. ప్రజల పక్షాన పోరాటం చేస్తుంటే ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే వ్యక్తగతంగా విమర్శలు చేస్తున్నారు. కుటుంబాలను, కుటుంబసభ్యులను వేధిస్తున్నారు. రైతులకు రైతుబంధు లేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. 75 ఏండ్లలో దాదాపు 50 ఏండ్లు పాలించింది కాంగ్రెసే కదా మరి మూసి కలుషితం కావడానికి కారణం కాంగ్రెస్ కాదా, మురిగు నీటిని శుద్ధి చేయడంతో పాటు కాంగ్రెస్ నాయకుల నోళ్లలో ఉన్న మురికిని శుద్ధి చేయాలి.

# లక్ష్మీనరసింహస్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి మండలం, కందికొండ గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి, (వెంకటేశ్వర స్వామి) జాతర ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా కురవి మండలం కందికొండ గ్రామంలో జరుగు జాతరను ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు సౌకర్యవంతంగా జాతర నిర్వహిం చేందుకు, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, తదితర అన్ని విభాగాల సిబ్బంది పనిచేయాలని సూచించారు. రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని పార్కింగ్ స్థలం వేరుగా ఏర్పాటు చేయాలని, భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టర్ వెంట కురవి మండల ప్రత్యేక అధికారి నరసింహ స్వామి, తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

# నేడే శ్రీవారి దర్శనానికి సీఎం రాక

**కురుమూర్తి స్వామి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలి**
**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**
**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**



దేవరకద్ర, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): నేడే శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి వారి దేవస్థానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచేస్తున్న సందర్భంగా జాతర లో జరుగుతున్న ఏర్పాట్లను సంబంధిత అధికారులతో చర్చించి, సీఎం రాక సందర్భంగా రూట్ మాప్,భద్రత ఏర్పాట్లపై డిఐజి తో చర్చించి అనంతరం హెలిప్యాడ్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.తదనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి దర్శనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడే 10వ తేదీ ఆదివారం ఉదయం 10:00 గంటలకు విచ్చేసి,ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి మరియు దేవాలయం కు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి అనంతరం స్వామి వారిని దర్శించు కుంటారనితెలియజేశారు.సీఎం రాక సందర్భంగా ఎలాంటి అంక్షలు లేవని,భక్తులు యధావిధిగా స్వామి వారిని దర్శించుకోవచ్చని, షాప్స్ అన్ని తెరుచుకుని ఉంటాయని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.సీఎం విచేస్తున్న సందర్భంగా పాలమూరు జిల్లా ప్రజానీకం, కురుమూర్తి స్వామి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అజ్మీరా సమ్మయ్యను పరామర్శించిన పోరిక గోవింద్ నాయక్



ములుగు, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): హన్మకొండ లోని లాస్య హాస్పటల్ లో చికిత్స పొందుతున్న అజ్మీరా సమ్మయ్యను పరామర్శించిన పోరిక గోవింద్ నాయక్, ఇతర నాయకులు. ములుగు పట్టణ సమీపంలోని రంగారావు పల్లికి చెందిన అజ్మీరా సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతు హన్మ కొండ లాస్య హాస్పటల్ లో చికిత్స పొందుతుండగా శనివారం సమ్మయ్యని పరామర్శించి యోగ క్షేమాలు,అందిస్తున్న చికిత్స వివరాలు తెలుసుకునారు. సమ్మయ్యని హాస్పటల్ లో పరామర్శించి వారిలో పోరిక గోవింద్ నాయక్ తో పాటు ముడుతనపల్లి మోహన్, దేవ్ సింగ్ ఉన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం**



దేవరకద్ర,:నవంబర్ 09(తీన్మార్ న్యూస్): మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామని గ్రామ ప్రజలు తెలిపారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం కొన్నూర్ పెద్ద తండా కు చెందిన బోటియా నాయక్ భార్య సత్యమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. పేదరికంతో ఇబ్బంది పడుతున్న వారి కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలందరూ కలిసి వారికి తోచిన విధంగా ప్రతి ఒక్కరు ఆర్థిక సాయం చేశారు.నిరుపేద మృతురాలి కుటుంబానికి గ్రామ ప్రజలు చేసిన ఆర్థిక సాయం మొత్తం రూ. 20,000 వేల రూపాయలు కుటుంబానికి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అందజేశారు.మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి గ్రామ ప్రజలు అందరు కలిసి ధైర్యం చెప్పారు.

# ఘోరం..రైలు ఇంజిన్, బోగీ మధ్య ఇరుక్కొని కార్మికుడు మృతి

హైదరాబాద్ : లోకో పైలట్ నిర్లక్ష్యం కారణంగా ఒక కార్మికుడి ప్రాణం పోయింది. ఈ దారుణ ఘటన బీహార్‌లో చోటుచేసుకుంది. లక్నో-బరౌనీ ఎక్స్‌ప్రెస్ లక్నో జంక్షన్ నుంచి బీహార్‌లోని బెగుసరాయ్‌లోని బరౌని రైల్వే జంక్షన్‌లో రైలు ఆగింది. ప్లాట్‌ఫాం 5పై ఆగి ఉంది. రైల్వే పోర్టర్ అమర్‌కుమర్‌రావు కిందకి దిగి ఇంజిన్- రైలు కోచ్‌ల మధ్య ఉన్న కప్లింగ్‌ను ఊడదీశారు. అయితే అనూహ్యంగా రైలు రివర్స్ రావడంతో క్యారేజీల మధ్య అమర్‌కుమార్‌రావు నలిగిపోయాడు. క్యారేజీల మధ్య నుజ్జునుజ్జు కావడంతో అక్కడికక్కడే రావు ప్రాణాలు వదిలాడు. అక్కడే ఉన్న కొందరు అరుస్తూ హెచ్చరించినా లోక్ పైలట్ సరిగ్గా స్పందించలేదు. ప్రమాదం జరగగానే రైలు డ్రైవర్ అక్కడ నుంచి పరారయ్యాడు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటుంది

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా పరకాల మండలం మల్లక్క పేట తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను శనివారం పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవలే పాఠశాల అభివృద్ధికి 21 లక్షల 50 వేల రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరు చేసి చేసింది. అయినా ఇంకా నిర్మాణ పనులు మొదలు కాకపోవడంతో అధికారులపై ఎమ్మెల్యే అగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే నెలలో పాఠశాలను మళ్ళీ సందర్శిస్తానని ఆ లోపు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్, గురుకుల పాఠశాలల్లో డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంపు చేసిందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహానాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు, మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం,ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. అలాగే స్కూల్ పిల్లల్ని ఉచితంగా పర్యాటక ప్రదేశాలకు తీసుకెళ్ళేందుకు ఉద్దేశించిన తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్యఅందుతుందని విద్యార్థులు సామర్థ్యాలను మెరుగుపరుచుకుని తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సూచనల ప్రకారం చేయాలి

## స్పెషల్ సమ్మరీ రివిజన్ కి అర్హులు వినియోగించుకోవాలి







మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి మండలం అయ్యగారి పల్లి గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కురవి మండల కేంద్రం లో ఇంటింటి కుటుంబ సర్వే, స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. సర్వే చేసే ఎన్యుమినేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వే నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 4, మున్సిపల్ పరిధిలు,18 మండలాలు సర్వే కోసం (1884) మంది ఎన్యుమినేటర్స్, (186) మంది సూపర్వైజర్లు, (18) మండలాలకు జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి పారదర్శకంగా, వేగంగా, ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించుటకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. గత మూడు రోజులుగా హౌసింగ్ స్టిక్కరింగ్ పూర్తి చేశామని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని రోజువారి నివేదికలు తెప్పించడం జరుగుతుందని అన్నారు, సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో బూతులు అధికారులు సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు. కలెక్టర్ వెంట కురవి ప్రత్యేక అధికారి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, తదితరులు ఉన్నారు.

# కెయూలో ఘనంగా ఏబీఎస్ ఎఫ్ వేడుకలు

**- విద్యార్థులకు అండ.. ఏబివిఎస్ఎఫ్ జెండా**

**- ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**





హనుమకొండ కేయు, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): వరంగల్ గడ్డమీద విద్యార్థుల సమస్యల కోసం విద్యారంగ సమస్యలపై రాజకీయ పార్టీలకు అతీతంగా స్వతంత్ర విద్యార్థి ఉద్యమ సంఘము ఏర్పాటు చేయాలని అమరుడు బండి బిక్షపతి కాంక్షతో 2004 నవంబర్ 9న, విద్య.. ఐక్యత.. పోరాటం.. అనే నినాదంతో ఏర్పడ్డ సంఘం అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ( ఏ బి ఎస్ ఎఫ్) ఆనాటి నుండి నేటి వరకు 20 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంలో అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి, సామాజిక రాజకీయ కార్మిక నిరుద్యోగ, సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తూ రాజకీయ పార్టీల సంఘాల కంటే ముందున్న సంఘం ఏ బి ఎస్ ఎఫ్, ఈ బి ఎస్ ఎఫ్ పోరాట ఫలితంగా జిల్లాలో ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులకు మిస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచడంలో ఏ బి ఎస్ ఎఫ్,పోరాటం మరువలేనిది, నడి ఓడ్డుపై ఏ బి ఎస్ ఎఫ్ జెండా ఇప్పటికీ రెపరెపలాడు తున్నది. నవంబర్ 9న 20 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏ బి ఎస్ ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ గ్రంధాలయం ముందు జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థులకు పండ్ల పంపిణి చేయడం జరిగిందని మంద నరేష్ అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయుటకు సన్నద్ధం చేసే కార్యక్రమం ఏబిఎస్ఎఫ్ తీసుకోబోతున్నది. ఆవిర్భావ సందర్భంగా ఈ నెలలో వెయ్యి మంది విద్యార్థులతోటి రాష్ట్రస్థాయి ఆవిర్భావ సభను నవంబర్ 30న కాకతీయ యూనివర్సిటీలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని ముందు నరేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్ కెయు అధ్యక్షులు దూడపాక నరేందర్ ప్రధాన కార్యదర్శి బండారి పృథ్వీ రాజ్ రవి రమేష్ సాయి చరణ్ గౌతమ్ నంద మధు చైతన్య కిరణ్ పల్లవి నవ్య శ్రావణి లాస్య తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలు పాటించని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

## మత్స్య శాఖ జిల్లా ప్రమోటర్ వీరయ్య



నేరేడుచర్ల, నవంబర్ 9 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మత్స్య శాఖ సొసైటీలకు ప్రోత్సహించేందుకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహి స్తుండగా సంబంధిత కాంట్రాక్టర్ మాత్రం అందుకు భిన్నంగా నాణ్యత లేని చేప పిల్లలు సొసైటీలకు పంపిణీ చేస్తూన్నారని సూర్యాపేట జిల్లా మత్స్య సహకార సంఘ ప్రమోటర్ పేర బోయిన వీరయ్య ముదిరాజ్ ఆరోపించారు. శనివారం నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యశాఖను బలోపేతం చేసేందుకు నాణ్యమైన ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయాలని కాంట్రాక్టర్లకు అప్పగించగా అప్పుడే పుట్టిన చిన్న పిల్లలను అందిస్తూ, నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన చేప పిల్లలు ఇవ్వకుండా నాణ్యతలేని పిల్లలను అందిస్తున్నారని, పదివేల పిల్లలకు కేవలం 1000 పిల్లలని అందిస్తూ, రాత్రి వస్తున్నామని చెప్పి ఉదయమే హడావిడిగా పంపిణీ చేస్తూ మత్స్య సహకార సంఘాలను మోసం చేస్తున్నారని ఇలా చేయడం సరికాదని అన్నారు. హడావిడిగా పంపిణీ చేసే నాణ్యతలేని చేప పిల్లలు ఎవరు తొందరపడి తీసుకోవద్దని మత్స్య సహకార సంఘాలను కోరారు. ప్రతి సొసైటీ సభ్యులు పిల్లలను తీసుకునేటప్పుడు మనకు ఇచ్చిన ఇండెంట్ లో ఉన్న సైజు, ఉన్న రకాలు, ఉన్న సంఖ్యలను సరిపోలితేనే తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖలను కోరారు. ఉన్నతాధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని లేదంటే జిల్లా స్థాయిలో మత్స్య కార సొసైటీల సభ్యులచే రాష్ట్రస్థాయి అధికారులకు, అవసరమైతే, జిల్లా మంత్రివర్యులు, ముఖ్యమంత్రి వరకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# కుల సర్వేలో ప్రతి కుటుంబ వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలి



హనుమకొండ జిల్లా, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లు ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఏఎస్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. శనివారం హనుమకొండ వడ్డేపల్లి పరిధిలోని శ్రీనగర్ కాలనీలో ఎన్యుమరేటర్లు సర్వే చేస్తుండగా సర్వే తీరును ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్, సూపర్వైజర్లతో మాట్లాడారు. ఎన్యుమరేటర్ నమోదు చేసుకున్న వివరాలను పరిశీలించారు. వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారని ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. ఒక్కో ఇంటికి సర్వే చేయడానికి ఎంత సమయం పడుతుందని అడిగి తెలుసుకున్నారు. సర్వే చేస్తున్న ప్రాంతంలో ఎన్ని ఎన్యుమరేషన్ బ్లాకులు ఉన్నాయని, ఎన్ని ఎన్యుమరేషన్ బ్లాకులలో సర్వే పూర్తయింది అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సంబంధిత సర్వే ప్రాంతంలోని కుటుంబాలకు ముందస్తుగా సమాచారం ఇచ్చినట్లయితే త్వరగా సర్వే పూర్తి చేయవచ్చునని ఎన్యుమరేటర్, సూపర్వైజర్లకు సూచించారు. ఏ ఒక్క ఇల్లు కూడా మిస్ కాకుండా సర్వే చేయాలన్నారు. ఎన్యుమరేటర్ కు సంబంధిత బ్లాక్‌లలో సర్వే చేసినప్పుడు ఆ ప్రాంతం నలువైపులా హద్దులు తెలిసి ఉండాలన్నారు. సర్వే చేసిన ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించారా లేదా అనేది మున్సిపల్ అధికారులు తమ సిబ్బందికి తెలియజేయాలన్నారు. సర్వే చేసిన ప్రతి కుటుంబం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలని, ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్, సూపర్వైజర్లకు సర్వేకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సర్వేను పక్కా ప్రణాళికతో నిర్వహిస్తున్నాం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





వరంగల్ జిల్లా, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పక్కా ప్రణాళికతో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. జిల్లాలో సుమారు 2 లక్షల 63 వేల కుటుంబాలు ( జిడబ్ల్యూఎంసీ, వర్షన్నపేట, నర్సంపేట మునిసిపల్ అర్బన్ పరిధిలో 1,17,256 కుటుంబాలు, రూరల్ పరిధి 11 మండలాల్లో 1,45,882 ) కుటుంబాలున్నట్లు అంచనా ఉ ఒదన్నారు. ప్రతి ఇంటి సర్వేకు పటిష్ట ప్రణాళిక చేశామని జిల్లా కలెక్టర్ విచారించారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రారంభ మవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై. శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉ పయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. వరంగల్ కలెక్టరేట్ నుండి ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఇంచార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ గోవిందరాజన్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదేండ్ల కేసిఆర్ పాలన చరిత్ర మరవనిది

**- బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు**



నేరేడుచర్ల, నవంబర్ 9 (తీన్మార్ న్యూస్): మండల కేంద్రములో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కార్యాలయంలో, బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి,యువజన,సోషల్ మీడియా విభాగం సభ్యులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో,గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా,అమలైన హామీలు ప్రతి ఇంటికీ చేరి ప్రజల మదిలో చెరగని ముద్ర వేసి, చరిత్ర మరవని తెలంగాణ రాష్ట్రంగా కెసిఆర్ ప్రభుత్వం నిలిచిపోయింది, కానీ మోసపూరిత ఆరు గ్యారంటీల హామీలిచ్చి,అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం పది నెలల్లో, పాలన అస్థవ్యస్థ%శీ%గా మారి రైతులను రాసి రంపాన పెడుతున్నదని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగు నాగరాజుఇద్దేవా చేశారు. అడ్డగోలు హామీలతో రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాలను మోసంచేసి, డైవర్షన్ పాలిటిక్స్ పేరుతో ప్రజలని మభ్యపెట్టడం సరికాదని, ఇచ్చిన హామీలను వెంటనే అమలుపర్చాలని, వానాకాలం సీజన్ అయిపోయినా కానీ, ఇంతవరకు రైతు భరోసా పై ఊసేలేదు అని, పూర్తిస్థాయిలో రుణమాఫీ,పెన్షన్ రూ.4000 వేలు చేస్తానని, రూ.2000 కూడా సరిగ్గా అందలేదని, మిల్లర్లతో రాష్ట్రప్రభుత్వం సంప్రదింపులు చెయ్యకపోవడంతో మిల్లర్లు సిండికేట్ గా మారి ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను గోస పుచ్చుతున్నారు. కనీస మద్దతు ధర కూడ రైతులకు అందడం లేదని అన్నారు. కనీసం ఈ రాష్ట్రం లో రైతులను పట్టించుకునే నాధుడే లేడని మాట్లాడారు. రైతుల నష్టం పట్ల రేవంత్ సర్కార్ బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహా రావు, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ యల్. నాగార్జున, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడ్య శ్రీను నాయక్, జిల్లా సోషల్ మీడియా సభ్యులు, బచ్చలకూరి నాగ శేఖర్, నాగులవంచ వాసు, కొత్త నాగయ్య, గరిడేపల్లి మండల సోషల్ మీడియా కార్యదర్శి తెల్లబాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 18 సం. నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**- నేడు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డే**

ములుగు జిల్లా, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 01.01.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవడానికి ఈ రోజు నిర్వహించడం జరుగుతుందనీ, రేపు కూడా ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో నూతన ఓటరు నమోదుకు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సరి చేయుట మరియు మరణించిన వ్యక్తుల వివరాలు తొలగించండంతో పాటు ఈ ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మారిన ప్రతి ఓటరు జాబితాలో మార్పుకు దరఖాస్తు చేసుకోవడానికి రేపు కూడా 10వ తేదీ ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని ఓటర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.


# ఎన్యుమరేటర్లకు బట్టి విక్రమార్క అభినందనలు



హనుమకొండ జిల్లా, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లును, ఎన్యూమరేటర్లు ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభినందించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే ప్రక్రియపై క్యాంపు కార్యాలయం నుండి సీఎస్ శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి. కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలి. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి. సర్వే ప్రక్రియను యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నది. హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై. శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు.యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హెూర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఇతరతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జి డబ్ల్యు ఎం సి. కమిషనర్ అశ్విని తానాజీ వాకడే జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.**






జనగామ జిల్లా, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): జిల్లాలో హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు ఎన్యూమరేటర్ల చే సర్వే ప్రక్రియను పకడ్బందీగా నమోదు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వే పై సీ.ఎస్. శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమవు తున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరే టర్లు జిల్లా కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వే పై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరిం చాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హెూర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ వీసీ లో జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు ఆర్డీఓ, వివిధ శాఖలకి సంబందించిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

# ఇంటింటి కుటుంబ సర్వేలో తప్పులు లేకుండా నమోదు చేయాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు నిబద్ధత, అంకిత భావంతో పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక పర్యవేక్షణ అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం గణపురం మండల శివారు కొత్తపల్లి అవాసం, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ నగర్ లో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో తు.చ. తప్పక ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయాలన్నారు. సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సర్వేపై ప్రజలకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేయాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాల వివరాలు సేకరణ సమగ్రంగా సేకరణ చేయాలని ఎన్యూమరేటర్లను ఆదేశించారు. సర్వేను అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. ప్రజలు సమాచారాన్ని అందించి సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. తనిఖీలో ప్రత్యేక అధికారి ఎన్యూమరేటర్లును, సూపర్ వైజర్లును వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే ఫారాల నమోదును పరిశీలించారు. కోడ్‌లు స్పష్టంగా రాశారా, ఫార్మాట్‌లో ఉన్నాయా లేదా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టంగా వ్రాయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ ప్రత్యేక అధికారి సిద్ధార్థ, ఆర్డీవో మంగీలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్లు సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్ కార్యదర్శి విజయేందర్, సూపర్ వైజర్లు లక్ష్మి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్క కుటుంబం కూడా సమగ్ర కుటుంబ సర్వేలో మిస్ కావొద్దు

**– జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**





ములుగు జిల్లా, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కాకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, సర్వే కై ఇండ్లకు వచ్చే ఎనుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. నేటి నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో నేడు శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ జిల్లా కేంద్రంలోనీ శ్రీనివాస కాలనీ వార్డు నెంబర్.1 లో, ఎస్సీ కాలనీ, ఎక్సైజ్ కార్యాలయం వెనుక వీధిలో పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేనుపర్యవేక్షించారు. మొదటిరోజు కాబట్టి వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎనుమరేటర్లను అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు మరియు ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఈనెల 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని ఈరోజు నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ మరియు కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈరోజు మొదటి రోజు కాబట్టి ఎనుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందు పరచాలని అన్నారు. దాదాపు 57 కు పైగా అంశాల వివరాలను నమోదు చేయ వలసి ఉన్నందున ఎనుమరేటర్ కు ఒక సహాయకులను నియమించుకుంటే బాగుంటదని సూచించారు. ప్రతి ఒక్క బ్లాకుకు ఒక ప్రత్యేక ఎనుమరేటర్ ఉండేలా జాగ్రత్తగా తీసుకోవాలని అన్నారు. అన్ని స్థాయిల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించ డానికి అవకాశం మెరుగవుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎనుమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, తదితరులు ఉన్నారు.

# పెండింగ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి

**– కేయు అభివృద్ధి కోసం 1000 కోట్లు కేటాయించాలి**

**– ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి**



హనుమకొండ కేయు, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం స్థానిక రామ్ నగర్ కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు స్టాలిన్ అధ్యక్షత న జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఓయూ పరిశోధక విద్యార్థి ఆర్ ఎల్ మూర్తి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేరు మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో ధ్వంసమైన విద్యారంగాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిరక్షించే చర్యలు కనబడుట లేవని అన్నారు ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యా వరకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుమీద లక్షల రూపాయలు వసూలు చేస్తుంటే కూడా ఈ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు ప్రధానంగా రాష్ట్రంలో సుమారుగా 8000 కోట్ల పైన పెండింగ్లో ఫీజు పియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు ఉన్నాయని ముఖ్యమంత్రి గారు బకాయిలను క్లియర్ చేస్తామని చెప్పి కూడా మాట మరిచారని అన్నారు. ముఖ్యంగా గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ సంఘటనలు వరుసగా జరుగుతున్నాయని విద్యార్థులు చనిపోయిన కూడా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. గురుకులాలు మంత్రులు ఎమ్మెల్యేలు ఇప్పటికీ సందర్శించడం లేదని అన్నారు. గురుకులాలకు అద్దె చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యాసంస్థకు తాళం వేసే పరిస్థితి దాపురించిందని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి ఉన్నత విద్య కేంద్రాలైన కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరినారు అదేవిధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించే దిశగా ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు విద్యార్థి సంఘాలు తో చర్చించాలని కోరినారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ పరిమళ అనూష జస్వంత్ జిల్లా కమిటీ సభ్యులు బొచ్చు ఈశ్వర్ బొజ్జ హేమంత్ ఎండి ఇస్మాయిల్ సిద్ధార్థ అరుణ్

# క్రికెట్ కు అనుకూలంగా జిల్లా పోలీస్ గ్రౌండ్

**– పోలీస్ గ్రౌండ్ లో క్రికెట్ పోటి విజేతగా వనపర్తి. జట్టు**

**– జిల్లా ఎస్పీకి అభినందనలు తెలిపిన క్రికెట్ కోచ్ లు, క్రీడాకారులు**





వనపర్తి జిల్లా, నవంబర్ 9 (తీన్మార్ న్యూస్): శనివారం రోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణంలోని పోలీసు క్రీడ మైదానంలో వనపర్తి అభి క్రికెట్ స్పోర్ట్స్ అకాడమీ, మహబూబ్ నగర్ పెవిలియన్ క్రికెట్ క్లబ్ అకాడమీ ఇరుజట్లు కలిసి పోటపోటీగా పెండ్లి క్రికెట్ మ్యాచ్ ఆడారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణంలో క్రీడా మైదానాన్ని క్రీడలు ఆడడానికి అనువుగా మార్చి క్రీడాకారులను ప్రోశ్చహించడం చాలా అభినందనీయమని వనపర్తి అభి క్రికెట్ స్పోర్ట్స్ అకాడమీ,మహబూబ్ నగర్ పెవిలియన్ క్రికెట్ క్లబ్ అకాడమీ కోచ్ లు క్రీడాకారులు అన్నారు. వనపర్తి, మహబూబ్ నగర్ జట్టు వనపర్తి జట్టు పోటీపడటంతో వనపర్తి జట్టు విజయం సాధించింది. విజేతలకు జిల్లా ఎస్పీ రావుల గిరిజన ఐపిఎస్ బహుమతులు అందజేశారు. ఎస్పీతో క్రికెట్ క్రీడాకారులు కలిసి క్రికెట్ ఆడడం చాలా సంతోషంగా ఉందని క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోస్చహించడం కోసం పోలీసు మైదానాన్ని క్ర క్రీడకు అనుకూలంగా మార్చామన్నారు.క్రీడ మైదానాన్ని క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా రాణించి దేశానికి రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బిసిఆర్బి ఇన్స్పెక్టర్, రవిపాల్ స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, శివకుమార్, వనపర్తి కి చెందిన అభి స్పోర్ట్స్ నుంచి క్రికెట్ కోచ్ శ్రీరాం బాబు,మహబూబ్ నగర్ పెవిలియన్ క్రికెట్ క్లబ్ పాషా, జిల్లా పోలీస్ గ్రౌండ్ నందు శిక్షణ పొందుతున్న క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ శివ రామంజనేయ స్వామి దేవాలయానికి హుండీ వితరణ

**దాతలు అక్కల పద్మ వెంకట్రాములు గౌడ్ దంపతులు**



వనపర్తి జిల్లా, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ నగర్ జిల్లా అడ్డకల్ మండల పరిధిలోని బలీదుపల్లి గ్రామానికి చెందిన "అక్కల పద్మ వెంకట్రాములు గౌడ్" ఆర్టీసీ డిపార్ట్మెంట్లో కండక్టర్ గా ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు బలిద్ పల్లి గ్రామ దేవాలయానికి ఈ పుణ్య దంపతులు సంపాదనలో ఎంతో కొంత సమాజానికి గ్రామానికి చెయ్యాలనే ఆలోచన వారికి రావడం చాలా గొప్ప విషయం,అలాంటి ఆలోచనలు చేతల్లో చూపిన వారు అందరికి ఆదర్శం అవుతారు, తమ సొంత ఊరు దేవాలయానికి తమ వంతుగా ఈ పుణ్య దంపతులు లాకర్ హుండీని 40,000 /-వేల రూపాయాతో తయారు చేపించి ఈరోజు దేవాలయంలో కార్తీక శనివారం సందర్భంగా శివుడికి రుద్రాబీషేకం ఆంజనేయస్వామి కి ఆకుల పూజ తర్వాత హుండీకి పూజా కార్యక్రమంలు పురోహితులు సురేష్,తారకేశ్వర్ అయ్యా గార్ల సమక్షంలో పూజ చేసి గుడిలో పెట్టడం జరిగింది. గ్రామ దేవాలయానికి చేసిన సహాయానికి దేవాలయ కమీటీ వారు దంపతులను వేద పండితులు సురేష్,తారకేశ్వర్ అయ్యగారుల చేత వారిని సన్మానించి ఆశీర్వచనాలు అందజేయడం జరిగింది గ్రామ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పద్మ వెంకట్రాములు గౌడ్ కుటుంబ సభ్యులు, గ్రామ మహిళా మణులు, గ్రామ పెద్దలు,యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ జిల్లా, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. (స్వీప్)ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం – 2025 లో భాగంగా వరంగల్ జిల్లావ్యాప్తంగా ఈరోజు (శనివారం), రేపు (ఆదివారం) నవంబర్ 10 వ తేదీన ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహిస్తున్నామని తెలిపారు. జనవరి 1వ తేదీ 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత,కొత్త ఓటర్ గా నమోదు చేసుకునేందుకు, మార్పులు సవరణకు,వెలువడిన ఓటరు జాబితాలో అభ్యంతరాల తెలిపేందుకు కోసం బూత్ లెవల్ ఆఫీసర్లు తమ బూత్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారన్నారు. నూతన ఓటరు గా నమోదుకు ఫామ్ –6, అక్టోబర్ 29 న విడుదల చేసిన ఓటర్ ముసాయిదా లో అభ్యంతరాల కోసం ఫారం – 7, సవరణలకు ఫారం – 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు. ఆన్లైన్లో voters.eci.gov.in వెబ్సైటు ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.

# సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త :ఎస్సై కురుమయ్య



నర్వ, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): కుటుంబ సర్వే పేరుతో కొంత మంది కొత్త తరహా దోపిడీ చేసే అవకాశం ఉందని, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని మండల ప్రజలకు ఎస్సై కురుమయ్య అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీన్ని ఆసరాగా చేసుకొని,సైబర్ కేటుగాళ్లు సైబర్ దోపిడీలకు పాల్పడవచ్చని అన్నారు. ఈ సందర్భంగాఎస్సై కురుమయ్య మాట్లాడుతూ సర్వే పేరుతో ఇండ్లలోకి వస్తున్న అపరిచిత వ్యక్తులు బ్యాంకు అకౌంట్, బయోమెట్రిక్, ఫోన్ నెంబర్ ఓటీపీలు తీసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసు శాఖ దృష్టి కి వచ్చినట్లు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు మీ ఇంటికి వచ్చి సర్వే పేరుతో ఆధారాలు సేకరించే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని,ఎస్సై మండల ప్రజలను కోరారు. తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతున్న సంగతి తెలిసిందే. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమాచారాన్ని సేకరిస్తున్నారు. అసలైన సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. అపరిచిత వ్యక్తులు వచ్చినట్లు అనుమానం వస్తే 100 ఫోన్ చేయాలని సూచించారు.

# త్వరలో ఆలయ బోర్డు ఏర్పాటు

నల్గొండ: సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు నాడు యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. అయితే ఈ సందర్భంగా ఆలయ అధికారులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈరోజు నుండి అన్ని రికార్డుల్లో తప్పనిసరిగా అదొక్క మార్పు చేయాలని ఆదేశించారు. అంతేకాదు త్వరలో ఆలయ బోర్డు ఏర్పాటు చేస్తామని గుడ్ న్యూస్ కూడా చెప్పారు సీఎం. దీనితో ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారని, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆలయ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరిగుట్టకు టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుందన్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు కావలసిన అన్ని చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. అలాగే యాదగిరిగుట్టలో గల గోశాలలోని గోవుల సంరక్షణకు ప్రత్యేక పాలసీని తీసుకుని వచ్చే అంశాన్ని అధికారులు పరిగణలోకి తీసుకోవాలని, అవసరమైతే టెక్నాలజీని కూడా గోసంరక్షణకు ఉపయోగించాలని సీఎం సూచించారు.అలాగే కొండపై నిద్ర చేసేందుకు భక్తులకు అవకాశం లేనట్లు గుర్తించిన సీఎం, కొండపై నిద్ర చేసి భక్తులు ముక్కులు తీసుకునేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను సీఎం కోరారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనుల గురించి అధికారులు తెలుపగా, అందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని, బ్రహ్మోత్సవాలు నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేసేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని, ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించడంలో ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు ప్రపోజల్స్ తో తనను కలవాలని అధికారులను సీఎం ఆదేశించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని, ఈ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలన్నారు. అంటే నేటి నుండి యాదాద్రి బదులుగా యాదగిరిగుట్టగా ఆలయం ప్రాచుర్యంలోకి రానుంది. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో టీటీడీ స్థాయి బోర్డును కూడా ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటించడంతో యాదాద్రి అభివృద్ధికి మరో ముందడుగు పడినట్లుగా భక్తులు భావిస్తున్నారు

# కాంగ్రెస్ , కారు పార్టీలు కాంప్రమైజ్ రాజకీయాలు

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి సంగెం వద్ద పాదయాత్ర కాదు.. చేతనైతే మూసీ పక్కన ఇండ్లు కోల్పోయే బాధిత ప్రాంతాల్లో పాదయాత్ర చేయాలని.. కేంద్రమంత్రి బండి సంజయ్ సవాల్ చేశారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తా అని పాదయాత్ర చేయాలన్నారు. రేవంత్, బండి సంజయ్ ఒక్కటేనని కేటీఆర్ చేసిన కామెంట్స్‌పై కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్‌కు తొంగి చూసే బుద్ధిలే ఉన్నాయని సంచలన వ్యాఖ్యాలు చేశారు.'బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా రేవంత్, నేను కొట్లాడాము. అందుకే మేమిద్దరం కేటీఆర్ కలలోకి వస్తున్నాం. సమస్యను నేను డైవర్ట్ చేయడం లేదు. డైవర్షన్, కాంప్రమైజ్ పాలిటిక్స్ చేసే అలవాటు కేటీఆర్‌కే ఉంది. జన్వాడా ఫార్మ్ హౌస్ కేసు లో కాంగ్రెస్ – బీఆర్ఎ,? కాంప్రమైజ్ అయ్యాయి. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు కేసులన్నీ హంగామా చేసి చివరకు కాంగ్రెస్ – బీఆర్ఎస్ నాయకులు కాంప్రమైజ్ అవుతున్నారు' అని బండి సంజయ్ ఆరోపించారు.బీజేపీకి స్పేస్ లేకుండా చేయాలని కాంగ్రెస్ – కారు పార్టీలు కుట్రలు చేస్తున్నాయి. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు కాకుండా, ఎన్నికలు వచ్చినప్పుడు బయటకు వస్తె వాళ్లు లీడర్ అవుతారా? బీఆర్ఎస్ ఇప్పుడు లేదు.. ఇక ముందు ఉండదు. ప్రజా నిర్ణయం ప్రకారం ప్రభుత్వం ఉండాలని కోరుకుంటున్నాం. బీఆర్ఎస్‌కు క్యాడర్ లేదు. కెపాసిటీ లేదు' అని బండి సంజయ్ సెటైర్లు వేశారు.'బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ రెస్ట్‌లో ఉన్నారు. కేసీఆర్ కొడుకు యాక్టింగ్ చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయడానికి ఆ పార్టీకి అభ్యర్థులు దొరకడం లేదు. అభ్యర్థులు లేకపోవడంతో పోటీకి దూరంగా ఉంటున్నామని అంటున్నారు. సర్పంచ్‌ల పొట్టగొట్టిందే బీఆర్ఎస్. మళ్లీ ఇప్పుడు వాళ్ల దగ్గరకు వెళ్తున్నారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసం చేసింది' అని బండి విమర్శించారు.బీఆర్ఎస్‌లో క్రెడిబులిటీ ఉన్న లీడర్ హరీష్ రావు. టీవీలో, ట్విట్టర్లో తప్ప కేటీఆర్ ఎక్కడ కనిపించడం లేదు. సోషల్ మీడియాలో రేవంత్, బండి సంజయ్ ఒక్కటేనని ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారు. నేను రేవంత్ ఒక్కటే అని చెప్పడానికి ఒక్క ఉదాహరణ చెప్పండి. గతంలో కేసీఆర్ గవర్నర్‌కు ప్రోటోకాల్ ఇవ్వలేదు. గవర్నర్ ఖమ్మం వెళ్తానంటే కనీసం హెలికాప్టర్ ఇవ్వలేదు' అని సంజయ్ వ్యాఖ్యానించారు. 'రేవంత్ గుర్తుపెట్టుకో! నీ బిడ్డ పెళ్లికి కూడా వెళ్లకుండా ఇబ్బంది పెట్టారు. నిన్ను జైలుకు పంపించారు. జైలుకు పంపించిన వారితో కాంప్రమైజ్ అవుతున్నారా? రేవంత్ కేటీఆర్ మధ్య ఒప్పందం ఉంది కాబట్టే కేటీఆర్‌ను అరెస్ట్ చేయడం లేదు' అని బండి సంజయ్ సంచలన కామెంట్స్ చేశారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆన్నారు.. జిల్లా లోని కథలాపూర్ మండలంలోని సిరికొండ బొమ్మెన గ్రామాలలో మరియు భీమారం మండలంలోని మన్నెగూడెం దమ్మన్నపేట వల్లంపల్లి గ్రామాలలో ఫ్యాక్స్ ఐకేపీ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుందని తెలుసుకున్నారు. ధాన్యము కుప్పలు మ్యాచ్ రు వచ్చిన వెంటనే తూము వేసి రైస్ మిల్లకు తరలించాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగవంతంగా కొనుగోలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి ,ఎమ్మార్వో, వసంత ,డిఆర్డిఓ, రఘు వరుణ్, జిల్లా పౌరసరఫల అధికారి, జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్ జితేందర్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీరులో బెకబెకలు...

నిజామాబాద్: బీర్లలో జంతువుల అవశేషాలు కనిపించడం సర్వసాధారణంగా మారింది. గతంలో కరీంనగర్ జిల్లాలో బీర్ సీసాలో బల్లి కనిపించింది. దానిపై మందుబాబులు తాము బీర్ కొనుగోలు చేసిన వైన్ షాప్ నిర్వాహకుడిని నిలదీశారు. అయితే అది తన తప్పు కాదని.. డిస్టిల్లరి నుంచి వచ్చిన బీర్లను మాత్రమే తమ విక్రయిస్తున్నామని.. మీకు ఏదైనా ఇబ్బంది అనిపిస్తే ఆ బీరు సీసా మీద ఉన్న కస్టమర్ కేర్ నెంబర్ కి ఫోన్ చేసి అడగవచ్చని సూచించారు. ఆ సమాధానంతో సంతృప్తి చెందని మందుబాబులు ఆ వైన్ షాప్ ఎదుట గొడవకి దిగారు. దీంతో ఎక్సైజ్ అధికారులు కల్పించుకొని గొడవను సద్దుమణిగించారు. చివరికి ఆ వైన్ షాప్ నిర్వాహకుడుతో ఆ మందు బాబులకు కొన్ని బీర్లు ఇప్పించారు. ఆ సంఘటన మర్చిపోకముందే నిజామాబాద్ జిల్లాలో మరో దారుణం చోటుచేసుకుంది. ఓ మందు బాబు కొనుగోలు చేసిన బీర్లు చనిపోయిన కప్ప ప్రత్యక్షమైంది. దీంతో అతడు ఒక్కసారిగా షాక్ కు గురయ్యాడు. వైన్ షాప్ నిర్వాహకులను నిలదీశాడు. అయితే వారి దగ్గర నుంచి సంతృప్తికరమైన సమాధానం లభించకపోవడంతో ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతమైన వ్యాప్తిలో ఉంది.బీర్ లలో చనిపోయిన జంతువుల అవశేషాలు కనిపించడం ఇటీవల పెరిగిపోయింది.. బీర్లలో బొద్దింకలు, బల్లులు, కప్పలు కనిపించడం సర్వసాధారణంగా మారిపోయింది.. ఎంతో ఉత్సాహంతో బీర్లు కొనుగోలు చేసి.. తాగుదామని భావించిన మందు బాబులకు.. ఆ జంతువుల అవశేషాలు కనిపించడం మింగుడు పడటం లేదు." ఎప్పటినుంచో మద్యం తాగి అలవాటు ఉంది. దానిని ఇప్పుడు మానుకోలేకపోతున్నాం. పొద్దంతా కాయకష్టం చేసి.. ఆ నొప్పులను మర్చిపోవడానికి మద్యం తాగుతున్నాం. మా సంపాదన మొత్తంలో సింహభాగం తాగుడికే ఖర్చు చేస్తున్నాం. మా ఇంటిని గుల్ల చేసుకుంటున్నాం. ఒంటికి నష్టం చేకూర్చుకుంటున్నాం. ప్రభుత్వానికి దండిగా ఆదాయం ఇస్తున్నాం. అయినప్పటికీ మా మీద కనికరం లేదు. పైగా మాపై ఈ సమాజం తాగుబోతులు అని ముద్ర వేసింది. చివరికి మా రక్త మాంసాల మీద వ్యాపారం చేసే మద్యం కంపెనీలు కూడా మమ్మల్ని చులకనగా చూస్తున్నాయి. మాకు అందించే మద్యాన్ని కూడా ఇలా తయారు చేస్తున్నాయని" మందుబాబులు వాపోతున్నారు.. అయితే దీనిపై చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు చెప్పడంతో..ఆ బీర్ కొనుగోలు చేసిన వ్యక్తి శాంతించాడు. మొత్తానికైతే ఈ వీడియో సామాజిక మాధ్యమాలలో విస్తృతమైన వ్యాప్తిలో ఉంది. కాగా, ఈ విషయంపై మందుబాబులు సామాజిక మాధ్యమాలలో స్పందిస్తున్నారు. ప్రభుత్వం ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచిస్తున్నారు. ఆ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**బీరు సీసాలో కప్ప..!**

నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండలంలో ఓ వ్యక్తి బీరు కొనుగోలు చేయగా అందులో కప్ప ప్రత్యక్ష్యమైంది. దీంతో ఆ మందుబాబు ఖంగుతిన్నాడు. అనంతరం అధికారులకు ఫిర్యాదు చేశారు. కాగా దీనికి సంబంధించినఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది

# కీలక నేతలంతా మౌనం.. ఎందుకో

హైదరాబాద్: తెలంగాణ బీజేపీ నేతలంతా మౌనరాగం ఎత్తుకున్నట్లు కనిపిస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో అంతా కలిసికట్టుగా పోరాడగా, ప్రస్తుతం ఒక్కో నేత ఒక్కోలా స్పందిస్తున్నారు. అసలు తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతున్నదనే చర్చ జోరుగా సాగుతున్నది తెలంగాణలో బీజేపీ గతంలో కంటే బలంగా ఉంది. బీఆర్ఎస్ ఓటమి దరిమిలా ఇటు అసెంబ్లీ, ఇటు లోక్ సభ సీట్లను పెంచుకుంది. అయితే కీలక నేతలు మాత్రం కొంత సైలెంట్ గా ఉంటున్నారు. గతంలో కేసీఆర్ సర్కారుపై విశ్వరూపం చూపించిన నేతలు కూడా ఇప్పుడు మౌనంగా ఉంటున్నారు. ప్రస్తుత కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో సహ నిజామాబాద్ ఎంపీ డీ అర్వింద్, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ రేవంత్ సర్కారు పై అసలు నోరు మెదపడం లేదు. తూతూ మంత్రంగా విమర్శలు గుప్పిస్తున్నా, అవి గతంలోలా మాత్రం లేవు. మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ సర్కారు నడుస్తున్నదని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇటీవల జరుగుతున్న పలు ఘటనల నేపథ్యంలో అసలు కీలక నేతలంతా స్పందించడం లేదు. బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి మాత్రమే తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఏ విషయంలో కూడా బీఆర్ఎస్ కు మైలేజీ రాకుండా వారు విపరీత ప్రయత్నాలు చేస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులకు చెక్ పెట్టేందుకు బండి సంజయ్ నేరుగా రంగంలోకి దిగుతున్నట్లు కనిపిస్తున్నది.కేంద్ర హోంశాఖ సహాయ శాఖ మంత్రిగా ఉన్న బండి సంజయ్, మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా రాష్ట్ర సర్కారుపై విమర్శలు చేయడం లేదు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా అదే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఇక రేవంత్ సర్కారు విషయంలో మూసీ సుందరీకరణ, హైడ్రా, నిరుద్యోగుల పోరాటం అంశంలో మాత్రం బీఆర్ఎస్ కు మైలేజీ దక్కకుండా బీజేపీ కీలక నేత బండి సంజయ్ ప్రయత్నం చేశారు. ఆయన నేరుగా బాధితుల వద్దకు వెళ్లి మాట్లాడారు. మూసీ సుందరీకరణ మంచిదంటూనే బాధితులకు న్యాయం చేశాకే చేపట్టాలని కోరారు. కిషన్ రెడ్డి, అర్వింద్ కూడా ఇదే రీతిలో మాట్లాడారు. కాంగ్రెస్ పై కంటే బీజేపీ పైనే ఎక్కువ విమర్శలు చేస్తున్నారు.ఇక పార్టీ ఎల్పీ నేతగా ఉన్న మహేశ్వర్ రెడ్డి మాత్రం రేవంత్ సర్కారు పై విరుచుకు పడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటల మోస్తున్నారని, ఆయన పదవి కొద్ది రోజుల్లో ఊడడం ఖాయమని మరోసారి విమర్శిం చారు. ఇక రేవంత్ ను కలిసేందుకు కాంగ్రెస్ అధిష్టానం ఇష్టం చూపడం లేదంటూ మరో బాంబు పేల్చారు. కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్ ఏమైందంటూ ప్రశ్నిస్తున్నారు. దీంతో పాటు ఒక అడుగు ముందుకేసి ఏకంగా రాహుల్ గాంధీ పై కూడా ఆయన విమర్శలు చేశారు. అసలు రాహుల్ కులం, మతం ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. మహేశ్వర్ రెడ్డి మినహా మిగతా కీలక నేతలంతా అడపాదడపా మాత్రమే రాష్ట్ర సర్కారుపై విమర్శలు గుప్పిస్తున్నారు.అయితే కాంగ్రెస్ తో బీజేపీ దోస్తీ చేస్తున్నదని బీఆర్ఎస్ విమర్శలు చేస్తున్నది.బడే భాయ్, చోటే భాయ్ బంధం అంటూ ఎద్దేవా చేస్తున్నది. రేవంత్ సర్కారుకు నరేంద్ర మోదీసర్కారు ఆశీస్సులు ఉన్నాయంటూ చెబుతున్నది.ఏదేమైనా తెలంగా ణలో ఎవరి స్థాయిలో వారు నాటకాన్ని రక్తికట్టిస్తున్నారు. ఎవరు ఎటువైపు ఉన్నారో అర్థంకాక జనాలు మాత్రం గొణుక్కుంటున్నారు.మిగతా రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కారులను నడిపిస్తున్న బీజేపీ తెలంగాణలో డబుల్ గేమ్ ఆడుతున్నట్లు కనిపిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు

# కుక్కలకు స్టెరిలైజేషన్ కోసం అంతా రెడీ

అదిలాబాద్: రాష్ట్రంలో 144 మున్సిపాలిటీలు,మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో 2.40లక్షల కుక్కలు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు లక్ష కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. వీధి కుక్కల జనన నియంత్రణకు, రేబీస్ నివారణకు రాష్ట్రవ్యాప్తంగా పురపాలక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. కుక్కలను స్టెరిలైజేషన్ కార్యక్రమాలు కూడా చేస్తున్నారు. 100 మున్సిపాలిటీల్లో కుక్కల నియంత్రణకు ఏదో ఒక రూపంలో కార్యక్రమాలు చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. 144 మున్సిపాలిటీల్లో 80 కేంద్రాల్లో అనిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) సెంటర్లు ఉన్నాయి. మిగిలిన 62 కేంద్రాల్లో ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నారు. ఆసిఫాబాద్, నిర్మల్ కేంద్రాల్లో ఏబీసీసెంటర్లు నిర్మాణ దశలో ఉన్నాయి. షాద్ నగర్, సిరిసిల్ల మున్సిపాలిటీల్లో ఫోర్టబుల్ ఏబీసీ సెంటర్ ఏర్పాటు చేసుకుని ఆపరేషన్ కార్యక్రమాలు చేపడుతున్నారు. సంగారెడ్డి జిల్లాలోని కందిలో ప్రభుత్వ వెటర్నరీ హస్పిటల్ ను అక్కడి అధికారులు వినియోగించుకుంటున్నారు. కుక్కల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్టు పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు.రోడ్లపైన ఆహార పదార్థాలను విసిరేయడం, చెత్త పేరుకుపోవడంతోనే కుక్కల బెడద తీవ్రమవుతోంది. మున్సిపాలిటీల్లో పారిశుధ్యం మెరుగ్గా ఉంటే ప్రజల ఆరోగ్యం బాగుంటుంది. కుక్కల బెడద కూడా తగ్గుతుంది. పట్టణం పరిశుభ్రంగా ఉంటే సకల సమస్యలు పరిష్కారమైనట్టే' అని పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు. ఇదే లక్ష్యంతో పని చేయాలని నిర్ణయించారు. పట్టణాల్లో వీధి కుక్కల బెడద తగ్గించడంతోపాటు కుక్క కాటులపై ప్రత్యేక నిఘా పెట్టాలని నిర్ణయించారు. ఒక్క మాటలో చెప్పాలంటే 'రేబీస్ ఫ్రీ తెలంగాణ లక్ష్యంతో పని చేయాలని పురపాలక శాఖ నిర్ణయించింది.కుక్కల నియంత్రణకు స్వచ్ఛంద సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటున్నారు. బ్లూక్రాస్ సొసైటీ, స్వతంత్ర సొసైటీ, అనిమల్ వెల్ఫేర్ సొసైటీ, నవోదయ వెటర్నరీ సర్వీసెస్ వంటి సంస్థలతో ఒప్పందం చేసుకుని ఆపరేషన్లు చేయడం, స్టెరిలైజేషన్ వంటి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని పురపాలక శాఖ నిర్ణయించింది. రేబీస్ నివారణకు తీసుకోవాల్సిన చర్యల్లో ఎన్జీఓలను కూడా భాగస్వాములను చేయనున్నారు.కుక్కల నియంత్రణకు ప్రత్యేక యంత్రాంగం ఉండాలి. కుక్కల పట్టుకోవడానికి శిక్షణ పొందిన కార్మికులు, పట్టుకోవడానికి సామాగ్రి, వాటిని తరలించడానికి వాహనాలు కచ్చితంగా ఉండాలి. పట్టుకున్న కుక్కలను ఏబీసీ సెంటర్ తరలించడం, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం, తర్వాత వాటికి అవసరమైన ఆహారాన్ని అందించడం వంటి చర్యలు తీసుకోవాలి. నిధుల కొరత కారణంగా కొన్ని మున్సిపాలిటీల్లో చేయలేకపోతున్నారు. అయితే సమీపంలోని మున్సిపల్ కార్పొరేషన్లు,మున్సిపాలిటీల సేవలను వినియోగించుకోవాలని ఆయా పట్టణాలకు పురపాలక శాఖ సూచించింది. ముఖ్యంగా ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు సమీపంలో దూరంలోనే ఎక్కువగా ఉన్నాయి. దీంతోపాటు జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యలయాలకు సమీపంలోనే ఉన్న మున్సిపాలిటీలు ఏబీసీ సెంటర్ల సేవలను వినియోగించుకునే అవకాశముంది. ఇతర రాష్ట్రాల పొలిస్తే తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో కుక్కల నియంత్రణ, స్టెరిలైజేషన్, రేబీస్ నివారణ కార్యక్రమాలు మెరుగ్గా ఉన్నాయని పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు

# ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ట్విస్ట్

హైదరాబాద్: తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతవరకు వచ్చింది? ఈ కేసులో ప్రధాన నిందితుడు మాజీ ఎస్ఐబి మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావుకు ఇండియాకు రానట్టేనా? అమెరికా ఎన్నికల ఫలితాల తర్వాత గ్రీన్ కార్డు వ్యవహారం వెలుగులోకి వచ్చిందా? అధికారుల ఉదాసీనతే ఇందుకు కారణమా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు రేపో మాపో హైదరాబాద్ కు వస్తున్నట్లు వార్తలు వచ్చాయి. తీరా అసలు విషయం తెలిశాక షాకవ్వడం పోలీసుల వంతైంది.కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావుకు అమెరికా గ్రీన్‌కార్డు మంజూరు చేసినట్టు తెలుస్తోంది. అమెరికాలోని కుటుంబ సభ్యుల ద్వారా ఆయన గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయం తెలిసి కేసు దర్యాప్తు అధికారుల ఆరా తీశారు. కానీ ఆయన ఎక్కడున్నారో ఆచూకీ తెలుసుకోలేక పోయారు.ప్రభాకర్‌రావుకు గ్రీన్‌కార్డు లభించడంతో కేసు దర్యాప్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ కేసులో ముందుకు ఎలా వెళ్లాలన్న దానిపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నాయి. ప్రభాకర్ రావు గ్రీన్ కార్డు హోల్డర్ కావడంతో ఎన్నిరోజులైనా అమెరికాలో ఉంచవచ్చు. ఈ లెక్కన ఆయన హైదరాబాద్‌కు వచ్చే ఛాన్స్ లేదన్నమాట.పాస్ట్‌పోస్టు రద్దు విషయాన్ని భారత్ ఎంబసీ ద్వారా అక్కడి అధికారులకు చేరవేస్తే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనే చర్చ అధికారుల్లో మొదలైంది. అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ఫలితాల వరకు ఆరోగ్యం బాగాలేదంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారు మాజీ ఎస్ఐబీ చీఫ్. ఫలితాలు వచ్చిన తర్వాత గ్రీన్‌కార్డు వ్యవహారం వెలుగులోకి వచ్చింది.ఈ మధ్యకాలంలో అమెరికా ప్రభుత్వం గ్రీన్ కార్డు జారీ చేసిన సందర్భాలు లేవు. కొత్త ప్రభుత్వం జనవరి నుంచి కొలువు తీరనుంది. ఈలోగా పాత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉండదని అంటున్నారు. అక్కడి ప్రభుత్వం గ్రీన్‌కార్డులను ఎవరికైనా జారీ చేశారా అనేదానిపై ఆరా తీస్తే ఆయన వ్యవహారం గుట్టు రట్టువుతుందని అంటున్నారు.

# కేటీఆర్ ధీమా ఏంటీ

హైదరాబాద్: కేటీఆర్ టార్గెట్‌గా ప్రభుత్వం పావులు కదుపుతుందని కొన్నిరోజులుగా ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగానే పండుగకు ముందే దీపావళి బాంబులు పేలుతాయంటూ మంత్రి పొంగులేటి కామెంట్స్ చేశారని అంటున్నారు. అయితే ఫార్ములా ఈ రేసు నిధుల రిలీజ్‌పై కేటీఆర్ స్పందించిన తీరు ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. బయట జరుగుతున్న ప్రచారంపై క్లారిటీ ఇచ్చేందుకే కేటీఆర్ మాట్లాడారా..లేక అలర్ట్ అయ్యారా అన్నదానిపై డిస్కషన్ జరుగుతోంది. అధికార పార్టీని డైలమాలో పడేసే వ్యూహంలో భాగంగానే ప్రెస్‌మీట్ పెట్టినట్లు కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అసలు విషయమేంటో చెప్పారా..లేక అరెస్ట్‌పై కంగారు పడి మీడియా ముందుకు వచ్చారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తప్పేం చేయలేదన్నట్లుగా చెప్తూనే..అరెస్ట్‌కు భయపడనంటూ కామెంట్స్ చేయడం మరింత చర్చనీయాంశం అవుతోంది. జైలుకు వెళ్లడానికి కూడా రెడీగా ఉన్నానంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. కేటీఆర్ మాటల వెనక తప్పు చేయలేదనే ధీమా ఉందా లేక అరెస్ట్‌కు మానసికంగా సిద్ధమయ్యారా అన్నది ఆసక్తికరంగా మారింది. ఫార్ములా ఈ రేస్ నిధుల విషయంలో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తారంటూ కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే ఇప్పుడు కేటీఆర్ డైరెక్టుగా ప్రెస్‌మీట్ పెట్టడంతో అసలు విషయమేంటన్న దానిపై చర్చ మొదలైంది. 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఫార్ములా–ఈ కార్ రేసు నిర్వహించారు. ఆశించిన ఆదాయం రాకపోవడంతో ప్రమోటర్ తప్పుకున్నారు. దీంతో అప్పుడు మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ రిక్వెస్ట్ చేయడంతో 2024 ఫిబ్రవరిలో జరగాల్సిన 2వ దఫా రేస్ నిర్వహణకు హెచ్ఎండియే రూ.55 కోట్లు ఈఖాకు చెల్లించేలా ఒప్పందం కుదిరింది. అయితే ఆర్థికశాఖ అనుమతి లేకుండా నిధులు ఎలా ఇస్తారంటూ అధికార కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. ఇదే విషయంలో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తారంటూ కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై కేటీఆరే మీడియా ముందుకు వచ్చి అసలు విషయం ఏంటో చెప్పే ప్రయత్నం చేశారు. ఫార్ములా ఈ రేస్ కోసం స్పాన్సర్లు దొరకలేదంటే.. ప్రమోటర్లు దొరికే వరకు తాత్కాలికంగా ప్రభుత్వం తరఫున పెట్టుబడి పెట్టామంటున్నారు కేటీఆర్. హైదరాబాద్ బ్రాండ్ వాల్యూ పెంచడానికి ఫార్ములా ఈ రేసు కోసం అర్జెంట్‌గా రూ.55 కోట్లు కట్టాలంటే కట్టామని చెప్పుకొచ్చారు. ఇదంతా హెచ్ఎండియేకు తెలియకుండా జరిగిందనడం సరికాదంటున్న కేటీఆర్..నవంబర్ 14న హెచ్ఎండియే జీవో కూడా ఇచ్చినట్లు తెలిపారు. హెచ్ఎండియే ఇండిపెండెంట్ బోర్డు



అని.. హెచ్ఎండియే నిర్ణయాలు తీసుకోవాలంటే క్యాబినెట్ ఆమోదం అవసరం లేదంటున్నారు కేటీఆర్. హెచ్ఎండియేకు ఛైర్మన్‌గా సీఎం, వైస్ ఛైర్మన్‌గా మున్సిపల్ మినిస్టర్, ఎండీగా మెట్రోపాలిటన్ కమిషనర్ ఉంటారని క్లారిటీ ఇచ్చే ప్రయత్నంచేశారు. ఎన్నికల ముందు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ డ్యామేజ్ కావొద్దని ఫార్ములా ఈ రేస్‌కు ఫండ్స్ రిలీజ్ చేయిమని తానే చెప్పానని క్లారిటీ ఇచ్చేలా మాట్లాడారు కేటీఆర్.

**యోగా చేసుకుంటా అంటూ కామెంట్**

తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై రేవంత్‌రెడ్డి సర్కార్ విచారణ జరిపిస్తోంది. ఇప్పటికే కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల కేసుల విచారణ తుది దశకు వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ విచారణ జరుగుతోంది. హైదరబాద్‌లో నిర్వహించిన ఫార్ములా రేసు విషయంలో ఓ విదేశీ సంస్థకు రూ.55 కోట్లు కేటాయించినట్లు ధ్రువీకరించారు. ఇందుకు మాజీ ఆర్థిక కార్యదర్శి అరవింద్‌కుమార్‌ను విచారణ చేశారు. అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశం మేరకే నిధులు కేటాయించినట్లు తెలిపారు. దీంతో కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈ విషయంలో ఈడీ కూడా రంగంలోకి దిగింది. అక్రమంగా నిధుల కేటాయింపుపై ఎఫ్ఐఆర్ నమోదుకు గవర్నర్‌కు లేఖ కూడా రాసింది. ఈ నేపథ్యంలో కేటీఆర్ అరెస్టు తప్పదన్న ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో కేటీఆర్ తొలిసారి స్పందించారు. బీఆర్ఎస్ భవన్‌లో మీడియాతో మాటా?లారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రానికి ఫార్ములా ఈరేస్ తెచ్చి ఘనంగా నిర్వహించామన్నారు. కానీ, రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి షేమ్ తెచ్చాడని సెటైర్లు వేశారు. ఇలాంటి సీఎం ఒలింపిక్స్ నిర్వహించడం గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు ఒలింపిక్స్‌కు ఎంత ఖర?చవుతుందో తెలుసా అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఫార్ములా రేస్ నిర్వహించాలన్నది రెండు దశాబ్దాల కల అని తెలిపారు. 2003లో సీఎం రేవంత్‌రెడ్డి గురువు, అప్పటి ఉమ్మడి ఆంధ్రపదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లో ఎఫ్1 రేసు నిర్వహించాలని ప్రయత్నించారని గుర్తు చేశారు. గురువు కలను విష్యుడు నెరవేర్చలేదు కానీ, తాము నెరవేర్చామని తెలిపారు. ఇక దేశంలో యూపీఏ ప్రభుత్వం కామన్‌వెల్త్ గేమ్స్ కోసం రూ.70,600 కోట్లు ఖర్చు పెట్టిందని గుర్తు చేశారు. ఇందులో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. తమిళనాడులో క ఊడా జరిగిన ఫార్ములా 4 అనే రేసు కోసం రూ.42 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఫార్ములా 1 ఈ రేసును రేసుగా మాత్రమే కాకుండా ఎలక్ట్రిక్ కార్లను ప్రమోట్ చేయాలనుకున్నామని తెలిపారు. ఇక ఈ రేసు కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.40 కోట్లు మాత్రమే అన్నారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రయోజనం రూ700 కోట్లు అని చెపాపరు. ఫార్ములా ఈ రేస్, మొబిలిటీ వీక్ అనే కార్యక్రమం ద్వారా రూ.2,500 కోట?ల పెట్టుబడులు తెచ్చామని వివరించారు. ఇక ఈ రేస్ పోటీలకు స్పాన్సర్లు దొరకకపోవడంతో ప్రమోటర్ దొరికే వరకు తానే భరోసాగా ఉంటనని చెప్పానన్నారు. ఇందుకు ప్రభుత్వ తరఫున డబ్బు ఇద్దామని చెప్పినట్లు అంగీకరించారు. హెచ్ఎండీఏకు తెలియకుండా డబ్బులు ఇచ్చామని చేస్తున్నా ఆరోపణలను ఖండించారు. డబ్బుల కేటాయింపు హెచ్ఎండీఏకు తెలుసన్నారు. ఈ రేస్‌ను ప్రభుత్వం తరఫున కార్యక్ర మంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు రూ.55 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇందులో అరవింద్‌కుమార్ తప్పు లేదని తెలిపారు. తానే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. పురపాలక శాఖలో జీహెచ్ఎం సీ, హెచ్ఎండీఏ, పురపాలక శాఖలో ఇంటర్నల్‌గా డబ్బు అడ్జెస్ట్ చేసుకోవచ్చని తెలిపారు. దీనికి కేబినెట్ అప్రూవల్ అవసరం లేదన్నారు. హెచ్ఎండీఏ స్వతంత్ర బోర్డు అని తెలిపారు. ఈ కేసులో తనను జైలుకు పంపితే యోగా చేసుకుంటానని తెలిపారు. కేసు పెడితే పెట్టండి.. అరెస్టు చేస్తే చేసుకోండి నాకేం ఫికర్ పడదు. ఓరెండు, మూడునెలలు జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతానంటే నాకేం అభ్యంతరం లేదు. జైల్లో యోగా చేసుకుంటా.. బయటకు వచ్చాక పాదయాత్ర చేస్తా అని కేటీఆర్ తెలిపారు. ఏసీబీ నుంచి తనకు ఎలాంటి నోటీసు రాలేదని తెలిపారు. ముఖ్యమైన మంత్రిగా అన్నీ తానై వ్యవహరించిన కేటీఆర్‌కు ఇప్పుడు అరెస్టు భయం పటుకుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రూ.55 కోట్లు ఎవరికి ఇచ్చారన్నది మాత్రం ప్రెస్‌మీట్‌లో చెప్పలేదు. హైదరాబాద్ బ్రాండ్ పెంచేందుకు వినియోగించామని చెప్పారు. మరి బ్రాండ్ ఎక్కడ పెరిగిందో కేటీఆర్‌కే తెలియాలి.

# సర్వే అనుమానాలను నివృత్తి చేయాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కుల గణన సర్వే పై బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కీలక వ్యాఖ్యలు చేశారు. సర్వేకు తమ పార్టీ మద్దతు ఉంటుందని కానీ బీసీ, ఎస్.సి, ఎస్.టీ ప్రజలకు అన్యాయం జరిగితే సహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా బీసీ కులగణనకు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సర్వేకు సంబంధించి ప్రజల్లో నేతల్లో ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంతో పాటు క్యాబినెట్ పైన ఉందన్నారు. సర్వే పేరిట 76 ప్రశ్నలతో కూడిన వివరాలను అడుగుతున్నారని ఆదాయం ఎక్కువగా ఉంటే తెల్ల రేషన్ కార్డు తో పాటు ఇతర ప్రభుత్వ పథకాలను తీసేసే విధంగా సర్వే ఉంటే మాత్రం సహించేది లేదని వ్యాఖ్యానించారు. హడావిడిగా సర్వే పూర్తి చేయాల్సిన అవసరం లేదని సమయం తీసుకొని సర్వే ని పూర్తి చేస్తే అందరికీ ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.

అనంతరం ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

హైదరాబాద్: హైదరాబాద్ పాతబస్తీ దక్షిణ మండలం పరిధిలోని ఫలక్ నుమ ప్రోగ్రెస్ స్కూల్ నందు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా హాజరై విద్యార్థులతోమాట్లాడుతూ మొబైల్ వాడేటప్పుడు తప్పనిసరిగా కొన్ని సూచనలు పాటించాలని తెలిపారు. మరియు అనవసరమైన లింక్స్ వాటిని క్లిక్ చేయకూడదు అలా చేస్తే మీ డేటా మొత్తం వారికి వెళ్ళిపోతుంది అని సూచించారు .మరియు మహిళలకు ఎక్కడైనా ప్రమాదాలు ఎదురవుతే వెంటనే షీ టీమ్స్ కు లేదా 100 నెంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ షేక్ జహంగీర్ .ఛత్రినాక ఏసిపి సిహెచ్. చంద్ర శేఖర్. ఫలక్ ఎసిపి ఎం.ఏ జావిద్ పలక్ ను మా. ఇన్ స్పెక్టర్. ఆదిరెడ్డి. కాలపత్తర్ ఇన్ స్పెక్టర్. ఆసిఫ్ అలీ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ కు కలిసివచ్చినట్టేనా..?

న్యూఢిల్లీ: అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ సాధించిన విజయం ప్రపంచవ్యాప్తంగా విస్తృత చర్చకు దారితీసింది. యావత్ ప్రపంచంపై ఆ దేశం ప్రభావం అలాంటిది. 90వ దశకం తర్వాత నుంచి ఆ దేశం భారతదేశంపై చూపే ప్రభావం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ట్రంప్ గతంలోనూ ఒక పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా పనిచేయడం, కొన్ని అంశాలపై ఆయన నిక్కచ్చి వైఖరి గురించి భారతదేశానికి, అమెరికాలో స్థిరపడ్డ భారతీయులకు ఇప్పటికే తెలుసు కాబట్టి.. "ట్రంప్ గెలిస్తే భారతదేశానికి లాభం.. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులకు మాత్రం నష్టం" అన్న అభిప్రాయం చాలామందిలో నెలకొంది. ఈ పరిస్థితుల్లో ట్రంప్ విజయం భారత్‌కు వరమా లేక శాపమా అన్న విశ్లేషణ చాలా అవసరం. ముందుగా సానుకూలాంశాలను చర్చించుకుందాం. అమెరికా విదేశాంగ విధానంలో ట్రంప్ ఆసియా దేశాల్లో భారతదేశానికే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలకులు మాత్రం పాకిస్తాన్‌కు ఇతోధికంగా సహకరిస్తూ పరోక్షంగా భారతదేశానికి నష్టం కలిగిస్తూ వచ్చారు. కానీ ట్రంప్ హయాంలోనే భారత్–అమెరికా సంబంధాలు బలోపేతమయ్యాయి. ఆయన హయాంలోనే అమెరికాతో భారత్ అతి పెద్ద రక్షణ ఒప్పందం చేసుకుంది. అంతేకాదు, మూలనపడ్డ క్వాడ్ కూటమి (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్)ని పునరుద్ధరించడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారు. భారతదేశానికి సరిహద్దుల్లో సమస్యలు సృష్టించడంతో పాటు భారత మార్కెట్‌పై గుత్తాధిపత్యానికి ప్రయత్నాలు చేస్తున్న చైనా పట్ల ట్రంప్ అనుసరించే వైఖరి మన దేశానికి కలిసొచ్చే అంశం. భారతదేశానికి చిరకాల మిత్రదేశం రష్యా పట్ల ట్రంప్ వైఖరి డెమోక్రాట్ల మాదిరిగా లేదు. పైగా రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్‌తో ట్రంప్‌కు సత్సంబంధాలు ఉన్నాయి. ఉక్రెయిన్–రష్యా యుద్ధం మొదలైన తర్వాత భారత్ ఏ పక్షానికి మద్దతు ఇవ్వకుండా తటస్థ వైఖరిని అవలంబిస్తూ రష్యాతో సత్సంబంధాలను కొనసాగించింది. ఇది పశ్చిమ దేశాలకు నచ్చలేదు. ఇప్పుటు ట్రంప్ రాకతో ప్రపంచ పరిణామాల్లో చోటుచేసుకునే మార్పులు భారత్‌కు అనుకూలంగా మారతాయని ఆశించవచ్చు. ఎందుకంటే.. ట్రంప్ కూడా భారత్ మాదిరిగానే ఉక్రెయిన్ ? రష్యా యుద్ధానికి ముగింపు పలకాలని, చర్చలతోనే పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నారు. భారత్‌లో ప్రజాస్వామ్యం, మత స్వేచ్ఛ గురించి అమెరికా ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తూ భారత అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ ఉంటుంది. కానీ ట్రంప్ హయాంలో అలాంటి జోక్యమేదీ కనిపించలేదు. ఆయన అధ్యక్షుడిగా ఉన్నప్పుడే ఆర్టికల్ 370ని రద్దు చేసింది. పైగా మోదీ–ట్రంప్ మధ్య వ్యక్తిగత స్థాయిలో కూడా మంచి సంబంధాలున్నాయి. గత ఎన్నికల్లో ట్రంప్ కోసం మోదీ అమెరికాలో పరోక్షంగా ప్రచారం కూడా చేశారు. అలాగే గుజరాత్ వచ్చినప్పుడు ట్రంప్ సైతం మోదీని కొనియాడి తమ స్నేహాన్ని చాటుకున్నారు. కాబట్టి రానున్న నాలుగేళ్ల పాటు భారత అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం, వ్యాఖ్యానాలు ఉండబోవని ఆశించవచ్చు. వాణిజ్యం విషయంలో భారత్ విధానాలను ట్రంప్ తప్పుబడుతూ వచ్చారు. భారత్ దిగుమతి చేసుకునే అమెరికా ఉత్పత్తులపై అధిక పన్నులు, సుంకాలు విధిస్తున్నామని, తద్వారా వారి వ్యాపారం సాగడం లేదన్నది ట్రంప్ మనోగతం. అదే సమయంలో భారత్ నుంచి అమెరికా దిగుమతి చేసుకుంటున్న సేవలు, వస్తువులపై ఆ దేశం విధిస్తున్న పన్నులు, సుంకాలతో పోల్చితే.. భారత్ విధిస్తున్న పన్నులు చాలా ఎక్కువగా ఉన్నాయని, ఇది వాణిజ్యంలో సమతుల్యత లేకుండా చేస్తుందని ఆయన ఆరోపిస్తున్నారు. నిజానికి 4 దశాబ్దాల క్రితం అమెరికా వాణిజ్యం ప్రపంచమంతా విస్తరించగా, నేడు అమెరికా మార్కెట్‌ను చైనా ఆక్రమించుకుంది. ఐటీ వంటి సేవా రంగాన్ని భారత్ ఆక్రమించుకుంది. దీంతో స్థానిక పరిశ్రమలకు వ్యాపారం లేకుండా పోయింది. స్థానిక యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయి. అందుకే భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 20% ఏకరూప సుంకం విధించాలని, చైనా నుంచి వచ్చే వస్తువులపై 60% సుంకం విధించాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ ఇదే జరిగితే భారత జీడీపీ స్వల్పంగా దెబ్బతినే అవకాశం ఉంది. కొందరు ఆర్థికవేత్తల అంచనాల ప్రకారం 2028 నాటికి భారత జీడీపీ 0.1% మేర కుదించుకుపోవచ్చు. ఇది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపే అంశం. అమెరికాలో లక్షల సంఖ్యలో భారతీయులు వర్క్ వీసాపై పనిచేస్తున్నారన్న విషయం అందరికీ తెలుసు. మరీ ముఖ్యంగా వారిలో దక్షిణాది రాష్ట్రాలవారు, అందులోనూ తెలుగు రాష్ట్రాలకు చెందినవారు అధిక సంఖ్యాకులు. భారత్ సహా ఆసియా దేశాల వచ్చేవారు అధిక జీతాలు పొందే ఉద్యోగాలు తన్నుకుపోతున్నారని, కింది స్థాయి ఉద్యోగాలను మెక్సికన్, లాటిన్ అమెరికన్, ఆఫ్రికన్ దేశాలవారు తన్నుకుపోతున్నారని అమెరికా సమాజం భావిస్తోంది. దీంతో స్థానిక అమెరికన్లు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. దేశ జనాభాలో 60% వరకు ఉన్న స్థానిక అమెరికన్లలో ఈ అంశంపై నెలకొన్న అసహనమే ట్రంప్ విజయానికి కారణమైందని కూడా అర్థం చేసుకోవచ్చు. ట్రంప్ గతంలోనూ హెచ్ 1 బి వీసాల జారీ విషయంలో అనేక సరికొత్త ఆంక్షలు తీసుకొచ్చి కఠినతరం చేశారు. అమెరికా వికాసానికి హెచ్ 1 బి ఒక ముప్పుగా మారిందని కూడా వ్యాఖ్యానించారు. అయితే గతంతో పోల్చితే భారతీయ వృత్తి నిపుణుల విషయంలో ఆయన కొంత సానుకూల వైఖరి కనబరుస్తున్నారు. అమెరికాలో శాశ్వత నివాసం కోసం ఎదురుచూస్తున్న భారతీయులకు గ్రీన్ కార్డ్ (శాశ్వత నివాసం కోసం ఇచ్చేవి) మంజూరు చేస్తారని ఆశిస్తున్నారు. ట్రంప్ నిలకడ లేని వ్యక్తిగా కూడా పేరొందారు. మిత్ర దేశాలైన జపాన్, సౌత్ కొరియాతోనూ పేచీకి దిగిన సందర్భాలున్నాయి. ఈ పరిస్థితుల్లో ట్రంప్ తమ దేశ వలస చట్టాలు, విధానాల్లో ఎలాంటి మార్పులు తీసుకొస్తారోనన్న ఆందోళన అక్కడున్న భారతీయులతో పాటు ఆ దేశానికి వెళ్లి స్థిరపడాలని కోరుకుంటున్న భారతీయుల్లో నెలకొంది.

# పంట కాలిస్తే భారీ జరిమానా..

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం కమ్మేస్తోంది. ఎక్కడ చూసినా మసక మసకగానే కనిపిస్తోంది. ఉదయం పదైనా సూర్యుడు కనిపించని పరిస్థితులున్నాయక్కడ. దీంతో నగరవాసులు నరకం చూస్తున్నారు. బయట అడుగు పెట్టాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. అంతలా ఊపిరి పీల్చుకోనివ్వకుండా ఉక్కిరి బిక్కిరి చేస్తోందీ ఎయిర్ పొల్యూషన్. దీనికి తోడు పక్కనే ఉన్న పంజాబ్, హర్యానాలో తగలబెట్టిన పంట వ్యర్థాల నుంచి వస్తున్న కాలుష్యం ఢిల్లీని మరింత భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇటు కాలుష్య నియంత్రణకు ఎన్ని చర్యలు చేపట్టినా, సుప్రీంకోర్టు పలుమార్లు సీరియస్ అయినప్పటికీ ఎలాంటి ఫలితం ఉండట్లేదు. దీంతో కేంద్ర ప్రభుత్వం కాలుష్య నివారణకు కీలక నిర్ణయం తీసుకుంది. పంట వ్యర్థాలను దహనం చేయాలంటే వణుకుపుట్టేలా జరిమానాలను రెట్టింపు చేస్తూ నిబంధనలను సవరించింది కేంద్ర ప్రభుత్వం. 30 వేల వరకూ జరిమానాను పెంచేసింది. కేంద్ర నిబంధనల ప్రకారం.. రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు 5 వేల రూపాయల జరిమానా విధించనున్నారు. రెండు నుంచి ఐదు ఎకరాల మధ్య ఉన్న వారికి 10 వేలు, ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు 30 వేల వరకూ జరిమానా విధించనున్నట్లు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. మరి కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై పంజాబ్, హర్యానా రైతులు ఎలా స్పందిస్తారు?? గతంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పలు వ్యవసాయ చట్టాలను వ్యతిరేకించిన రైతు సంఘాలు ఈ నిర్ణయంపై ఎలా రియాక్ట్ అవుతారన్నది ఆసక్తికరంగా మారింది?

# మూసివేత దిశగా జెట్ ఎయిర్ వేస్

ముంబై: ఒకప్పుడు భారత విమానయాన రంగంలో ఓ వెలుగు వెలిగిన జెట్ ఎయిర్‌వేస్ ఇప్పుడు చరిత్ర పుటల్లో పూర్తిగా కనుమరుగైపోనుంది. ఈ ఎయిర్‌లైన్‌ను పునఃప్రారంభించడానికి చాలా ప్రయత్నాలు జరిగాయి, కానీ ఇప్పుడు సుప్రీం కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఆ తర్వాత అన్ని అవకాశాలు మూతపడ్డాయి. ఇప్పుడు ఈ సంస్థ ఉనికి చరిత్ర పుస్తకాల్లో మాత్రమే కనిపిస్తుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జె.బి. పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన డివిజన్ బెంచ్ జెట్ ఎయిర్‌వేస్ లిక్విడేషన్ కేసులో తీర్పును వెలువరించింది. కంపెనీ లిక్విడేషన్ అంటే దాని ఆస్తులను విక్రయించడం ద్వారా దాని పూర్తి పరిసమాప్తి. దీని కోసం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీలాట్ ) నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. వాస్తవానికి జలాన్ కల్రాక్ కన్సార్టియం జెట్ ఎయిర్‌వేస్‌ను పునఃప్రారంభించడానికి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ముందు ఒక పరిష్కార ప్రణాళికను సమర్పించింది. ఈ పరిష్కార ప్రణాళికను నిర్వహించడానికి.. జెట్ ఎయిర్‌వేస్ యాజమాన్యాన్ని జలాన్ కల్రాక్ కన్సార్టియంకి బదిలీ చేయడానికి, నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ ఒక నిర్ణయాన్ని ఇచ్చింది, దానిని ఇప్పుడు సుప్రీంకోర్టు తిరస్కరించింది. దీనితో కంపెనీ లిక్విడేషన్‌కు మార్గం ఏర్పడింది. త్వరలోనే కంపెనీకి ఉన్న ఆస్తులన్నీ అమ్మాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. దేశంలోని అతిపెద్ద బ్యాంకు ఎస్ బీఐ నేతృత్వంలోని రుణదాతల బృందం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. జెట్ ఎయిర్‌వేస్ రిజల్యూషన్ ప్లాన్‌ను జెకెసికి అనుకూలంగా కొనసాగించాలనే నిర్ణయాన్ని ఎస్‌బిఐ పిటిషన్‌లో సుప్రీంకోర్టు వ్యతిరేకించింది. రుణాలు ఇచ్చే బ్యాంకులు, దాని కార్మికులు, ఇతర వాటాదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విమానయాన సంస్థ లిక్విడేషన్ ఉంటుందని సుప్రీంకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. కంపెనీ ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చే సొమ్మును రుణగ్రహీతల అప్పులు తీర్చేందుకు వినియోగిస్తారు. ఈ కేసులో సుప్రీంకోర్టు కూడా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ నిర్ణయాన్ని మందలించిందిదేశ అత్యున్నత న్యాయస్థానం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం దాని ప్రత్యేక అధికారాలను ఉపయోగించి, నిర్ణయాన్ని తిరస్కరించింది. రాజ్యాంగం లోని ఈ ఆర్టికల్ తన ముందు పెండింగ్‌లో ఉన్న ఏదైనా కేసు లేదా విషయంలో పూర్తి న్యాయం జరిగేలా ఆదేశాలు, డిక్రీలను జారీ చేయడా నికి సుప్రీంకోర్టుకు అధికారం ఇస్తుంది. ఎన్సీలాట్ మార్చి 12న జారీ చేసిన ఆర్డర్‌లో పనిచేయని విమానయాన సంస్థల పరిష్కార ప్రణాళికను సమర్థించింది. దాని యాజమాన్యాన్ని జలాన్ కల్రాక్ కన్సార్టియం కి బదిలీ చేయడానికి ఆమోదం లభించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , పంజాబ్ నేషనల్ బ్యాంక్ , ఏఅ ఫ్లవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్ణయానికి వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించాయి. అసెట్ లిక్విడేషన్ ప్రక్రియలో కంపెనీ ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బు నుండి రుణం, ఇతర పెండింగ్ ఖర్చులు చెల్లించబడతాయి.

× సుప్రీం కోర్టులోని ఈ బెంచ్‌లో ఉన్న న్యాయమూర్తులు తీర్పును ఇస్తున్నప్పుడు అనేక ముఖ్యమైన విషయాలపై దృష్టిని ఆకర్షించారు, ఇది రాబోయే సంవత్సరాల్లో ఎన్సీలాట్ కి ఉదాహరణగా ఉపయోగపడుతుంది.

× జస్టిస్ జె.బి. కంటెంట్‌ను పరిగణనలోకి తీసుకోకపోవడం, సాక్ష్యాలను తప్పుగా చదవడం వంటి కారణాలను దృష్టిలో ఉంచుకుని ఎన్సీలాట్ ఆర్డర్‌ని పార్దీవాలా చెప్పారు. ఎన్సీలాట్ స్థాపించబడిన చట్టపరమైన సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించిందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

× జస్టిస్ జె.బి. పార్దీవాలా మాట్లాడుతూ.. ఈ కేసు కళ్లు తెరిపిస్తుంది. ఇన్సాల్వెన్సీ బ్యాంక్‌రప్టీ కోడ్ (ఎఃఅ) విషయానికొస్తే, అది మనకు చాలా పాఠాలు నేర్పింది.

× పరిష్కార ప్రణాళిక అమలులో వైఫల్యంపై సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొంది.

× ఈ పథకానికి సంబంధించి, పథకం సందిగ్ధంలో ఉందని ాఃఎ చెప్పవలసి వచ్చింది. షరతులను నెరవేర్చడానికి జలాన్ కన్సార్టియం ఏమీ చేయలేదు.

× రిజల్యూషన్ ప్లాన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి కంపెనీ మొదటి విడతను కూడా జమ చేయలేదు.

జెట్ ఎయిర్‌వేస్ దేశంలో పూర్తి క్యారియర్ సేవలను అందించిన మొదటి ప్రైవేట్ విమానయాన సంస్థ. దీని వ్యవస్థాపకుడు నరేష్ గోయల్. దేశంలో వేగంగా మారుతున్న విమానయాన రంగానికి అనుగుణంగా జెట్ ఎయిర్‌వేస్ తనను తాను మార్చుకోలేకపోయింది. చాలా కాలంగా చిన్న విమానాలకు బదులు పెద్ద విమానాల ద్వారా సేవలు అందించారు. అంతే కాదు లీజుకు తీసుకున్న విమానాల చెల్లింపులో కూడా డిఫాల్ట్ అయ్యాడు. ఈ కారణంగా కొంతకాలం తర్వాత కంపెనీ నగదు కొరతను ఎదుర్కొంది. చివరకు మూతపడింది.

# నవోదయ దరఖాస్తులు 19వ వరకు పొడిగింపు




పెద్దవూర: నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తి క్యాంపు నందు ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో 2025- 26 విద్యా సంవత్సరానికి గాను 9వ తరగతి 11వ తరగతిలో ప్రవేశము కొరకు ప్రవేశ ఎంపిక పరీక్షకు హాజరయ్యేందుకు ఆన్ లైన్లో దరఖాస్తు గడువును పరిపాలనా కారణాల రీత్యా నవంబరు 19వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ నాగభూషణం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం 8వ తరగతి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్ లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చుని కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ యొక్క కేటగిరి జనరల్, ఓబీసీ, ఎస్సీ,ఎస్టీ,ఏరియా గ్రామీణ, అర్బన్, వైకల్యము మరియు మీడియం ఆఫ్ ఎగ్జామినేషన్ వివరాలలో సవరణలు చేసుకోవడానికి ఆన్లైన్ సవరణ చివరి తేదీ ముగిసిన తరువాత ఈ నెల 20, 21తేదీలలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. కాబట్టి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు.

# కమలాపురంలో ఏం జరుగుతోంది

ఖమ్మం: నే శివయ్యను.. నా మాట వినండి.. లేకుంటే అంతా నష్టమే జరుగుతుందంటూ.. కమలాపురంలో బాలుడు పూనకంతో చెప్పిన మాటలు వైరల్ గా మారిన విషయం తెలిసిందే. ఈ విషయం చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు తెలియగా, వారందరూ కమలాపురంకు చేరుకుంటున్నారు. అలాగే ఓ వైపు బాలుడు చెప్పినట్లుగా గ్రామస్తులు 6 అడుగుల గుంతను తీసే పనిలో నిమగ్నమయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, కమలాపురం గ్రామంలో అశోక్ అనే బాలుడు ఉన్నట్లుండి ఒక్కసారిగా పూనకంతో ఊగిపోయాడు. ఎప్పుడూ లేనివిధంగా అశోక్ పూనకంతో ఊగుతుండగా, కుటుంబ సభ్యులు, గ్రామస్థులకు అసలు విషయం చెప్పేశారు. ఇంతకు అసలు ఆ బాలుడు ఏమి చెబుతాడోనంటూ అందరూ గుమికూడారు. అశోక్ తన వాక్కు చెప్పడం ప్రారంభించాడు. ఆ వాక్కులో తాను పరమ శివుడినని, తాను చెప్పిన ప్రదేశంలో ఆరడుగుల గొయ్యి తవ్వితే నందీశ్వరుడు, శివుడి విగ్రహాలు బయటపడతాయని చెప్పారు. అసలే కార్తీక మాసం.. పరమ శివయ్యకు ప్రీతికరమైన మాసమిది. అటువంటి మాసంలో బాలుడు పూనకంతో ఊగిపోతూ.. ఆరడుగుల గొయ్యి తవ్వాలని కోరడం తో గ్రామస్తులు చర్చలు సాగిస్తున్నారు. ఈ విషయం చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు తెలియడంతో, భారీగా బాలుడి వాక్కు వినేందుకు కమలాపురం చేరుకుంటున్నారు. కమలాపురం గ్రామం సమీపంలో రిజర్వ్ ఫారెస్ట్ ఉంది. అక్కడ గత మూడేళ్లుగా స్థానికులు నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు. దీనితో అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగి, ఇది అటవీ శాఖ పరిధిలోకి వస్తుందని, ఖాళీ చేయాలని గ్రామస్థులను కోరుతున్నారు. ఇలాంటి సమయంలోనే గత 5 నెలలుగా అదే గ్రామానికి చెందిన బాలుడు అశోక్ పూనకంతో ఊగుతున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. రోజూ ఏదో వాక్కు చెబుతుండగా, గ్రామస్తులు భయపడి చివరకు ఓ పూజారిని సంప్రదించారట. అటువంటి సంధర్భంలోనే బాలుడు అశోక్ పూనకంతో ఊగుతూ, తాను చెప్పిన ప్రదేశంలో ఆరడుగుల గొయ్యి త్రవ్వాలని, అక్కడ నందీశ్వరుడు, పరమశివయ్య విగ్రహాలు బయల్పడతాయని వాక్కు చెప్పాడు. ఇక అంతే గ్రామస్తులు రంగంలోకి దిగి నిన్న కొంత త్రవ్వకం సాగించారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఆ ప్రదేశానికి చేరుకొని, ఆ ప్రదేశంలో శివలింగం బయటపడితే గుడి కట్టుకోవచ్చని, రిజర్వ్ ఫారెస్ట్ లో నివాసాలను మాత్రం తొలగించాలని కోరుతున్నారు. ఇది నిన్నటి మాట కాగా, నేడు అధికారుల మాట మారిందని గ్రామస్థులు తెలుపు తున్నారు. స్థానికులు మాత్రం ఇక్కడ ఉపవాసాలు ఉంటూ త్రవ్వకాలు కొనసాగిస్తున్నామని, తాము ఉండే పరిసరాల్లో దేవుడు బయటపడడం తమకు దక్కిన భాగ్యం అంటున్నారు గ్రామస్తులు. కానీ అశోక్ అనే బాలుడు మాత్రం, ఇప్పటికీ పూనకంతో ఊగుతూ అదే ప్రదేశంలో ఉండడం విశేషం. ఓ వైపు ఫారెస్ట్ అధికారులు మాత్రం ఉన్నతాధికారుల ద్వారా అనుమతి తెచ్చుకొని, త్రవ్వకాలు సాగించాలని మరో వైపు కోరుతున్నారు. మరోవైపు గ్రామస్తులు గుంటను త్రవ్వలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి అక్కడ ఉంది. గ్రామస్తులు మాత్రం ప్రొక్లెయిన్ ద్వారా బాలుడు చెప్పిన ప్రదేశంలో త్రవ్వకాలు జరిపేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతున్నారు. మరి చూడాలి అసలు బాలుడి వాక్కు వాస్తవం అవుతుందా.. అలాగే అధికారులు అనుమతులు ఇచ్చి త్రవ్విస్తారా లేదా అన్నది తేలాల్సి ఉంది.

# మూసికి నల్గొండ పేరుతో చెక్

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు ఒక్క అంశం చుట్టూ తిరగడం లేదు. ప్రతి రోజూ రాజకీయం చేసుకోవడానికి చాలా టాపిక్‌లు ఉన్నాయి. వాటిలో ఒకటి మూసి ప్రక్షాళన. ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఆరోపణలు..కౌంటర్ ఇచ్చేందుకు కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలతో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. తాజాగా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రెసివ్ గా ముందుకెళ్తోంది. అందుకు కాంగ్రెస్ పార్టీకి దొరికిన ఆయుధం.. నల్లగొండ. దీంతో బీఆర్ఎస్ కూడా వెనక్కి తగ్గాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ నల్లగొండ సెంటిమెంట్‌ను పండించి.. బీఆర్ఎస్ కు చెక్ పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మూసి ప్రక్షాళనను వ్యతిరేకిస్తే అది నల్లగొండ ప్రజల్ని వ్యతిరేకించినట్లే అన్న భావన తీసుకు వచ్చేందుకు వ్యూహాత్మకంగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా పరిధిలో పుట్టిన రోజున రోజు నాడు పాదయాత్ర చేశారు. మూసి ప్రాంత ప్రజలతో పాటు మూసి కాలుష్యం వల్ల పడుతున్న ఇబ్బందుల్ని ఆయన పరిశీలిస్తారు. పాదయాత్రకు నల్లగొండజిల్లాలోని మూసీ ప్రాంతాలను రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగానే ఎంచుకున్నారని అర్థమయిపోతుంది. ఈ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా నేతలంతా పాల్గోనడంతో పార్టీకి బలం చేకూరినట్టైంది. ఇప్పటికే కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులంతా మూసి ప్రక్షాళనను అడ్డుకంటే నల్లగొండ ప్రజలు ఊరుకోరని హెచ్చరిస్తూ వస్తున్నారు. నల్లగొండ ప్రజల్ని ఎందుకు హింసిస్తారని మూసి విషం ఎందుకు నల్లగొండ జిల్లా ప్రజలు తాగాలని ప్రశ్నిస్తూ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారు. మూసి నది ఎక్కువగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ప్రవహిస్తుంది. హైదరాబాద్ లో కలిసే మురికి , డ్రైనేజీ అంతా నల్లగొండకే వస్తోంది. దాని వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మూసీ ప్రక్షాళన చేయకపోతే ఎక్కువగా నష్టపోయేది నల్లగొండ జిల్లా వాసులేనని కాంగ్రెస్ పార్టీ నేతలు అంటున్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ ప్రచారానికి బీఆర్ఎస్ పార్టీ కూడా ఆత్మరక్షణలో పడినట్లుగా కనిపిస్తోంది. తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని దానిలోని దోపిడీకే వ్యతిరేకం అంటున్నారు. అందుకే అడ్డుకుంటున్నామని అంటున్నారు. అయితే కాంగ్రెస్ నేతలు మాత్రం బీఆర్ఎస్ వాదనను తిప్పి కొట్టేందుకు రెడీ అయ్యారు. అసలు పనులే ప్రారంభించక ముందు ఈ రకమైన దోపిడీ వాదనను ప్రజలు ఎందుకు అంగీకస్తారని.. పనుల్ని అడ్డుకోవడానికే ఇలా చేస్తున్నారని అనుకుంటారని అంటున్నారు. అధికారంలోకి రావాలంటే ఏ పార్టీకి అయినా నల్లగొండ జిల్లా కీలకం. నల్లగొండ జిల్లాపై ఆశలు వదులుకుంటే..మరోసారి అధికారంలోకి రావాలన్న కల చెదిరిపోతుంది. అందుకే మూసి విషయంలో బీఆర్ఎస్ రాజకీయాన్ని కాంగ్రెస్ నల్లగొండ సెంటిమెంట్‌తో ఎదుర్కొంటోంది.

# పీల్చి పిప్పి చేస్తున్న వడ్డీ వ్యాపారులు

## రూ.100 కు 15 రూపాయిలు చేరిన వడ్డీ

నిజామాబాద్: వడ్డీ జలగల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని, వడ్డీలపై వడ్డీలు వసూలు చేస్తూ వ్యాపారులు దోపిడీ చేస్తున్నారు. ప్రైవేటు, వడ్డీ వ్యాపారుల చేతికి చిక్కి పేద లతోపాటు సామాన్యులు, చిరుద్యోగులు అల్లాడిపోతున్నారు. వడ్డీలు కట్టలేక విలవిల్లాడుతున్నారు. వ్యాపారుల వద్ద చేసిన అప్పులు సకాలంలో చెల్లించకున్నా, ప్రతినెలా చెల్లించాల్సిన వడ్డీ సమాయానికి చెల్లించకపోయినా అప్పు తీసుకున్న వారికే కాదు.. వారి కుటుంబ సభ్యులకు కూడా చుక్కలు చూపిస్తున్నారు. అప్పులు తీర్చకుండా ఇంట్లోని ఆడవాళ్ల బట్టలు విప్పదీసి నడిరోడ్డు మీద నిలబెడదామని పరుషంగా హెచ్చరిస్తున్నారు. కిడ్నాప్ చేసి చంపేస్తామని బెదిరిస్తున్నారు. ఇంట్లో ఎదిగిన ఆడపిల్లలంటే ఎత్తుకెళ్లి పోతామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అప్పులు తీసుకున్నాక వారికి సకాలంలో అప్పు తీర్చే అవకాశం లేకపోవడంతో ఏం చేయాలో అర్థం కాక నానా తంటాలు పడుతున్నారు. వడ్డీ వ్యాపారుల వేధింపులకు తట్టుకోలేక, అప్పులు తీర్చే మార్గం లేక అవస్థలు పడుతున్నారు. వడ్డీ వ్యాపారుల వేధింపుల నుండి బయట పడే మార్గం లేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారుమరి కొందరు వైట్ కాలర్ ప్రొఫెషన్ గా పన్నులు కడుతూ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారు వారి బ్లాక్ మనీని కొందరు వ్యక్తులు ద్వారా వడ్డీ వ్యాపారంలో పెడుతున్నారు. వారి ద్వారా అవసరం ఉన్న వ్యాపారులు, సాధారణ వ్యక్తులకు అధిక వడ్డీలకు రుణాలిస్తున్నారు. అప్పుగా తీసుకున్న డబ్బులను వ్యాపారంలో పెట్టి సక్సెస్ అయితే అప్పు చేసిన డబ్బులతో బాగా సంపాదించి చేసిన అప్పులు తీర్చే స్తున్నారు. కానీ, విధి ఎదురు తిరిగి వ్యాపారాల్లో నష్టపోతే అప్పులు తీర్చే మార్గం లేక, వడ్డీ వ్యాపారుల వేధింపులు తట్టుకోలేక, సమాజంలో తమకున్న పరువు బజారుపాలవుతుందనే ఆవేదనతో అర్ధంతరంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారుపట్టణాలు, గ్రామాలనే తేడా లేకుండా వడ్డీ వ్యాపారులు రెచ్చి పోతున్నారు. ఫైనాన్స్ వ్యాపారులు నూటికి రూ. 5 నుంచి రూ. 15 ల వరకు వడ్డీతో అప్పులు ఇస్తున్నారు. మరి కొందరు బాధితుల అవసరాన్ని ఆసరాగా తీసుకుని రూ. 20 ల వరకు వడ్డీ ఒప్పందంతో అప్పులిస్తున్నారు. అవసరానికి మరో మాట మాట్లాడకుండా అప్పులు తీసుకుంటున్నారు. ఇబ్బందుల్లో పడుతున్నారు. సాధారణంగా గ్రామాల్లో నూటికి రూ. 2 ల చొప్పున వడ్డీకి అప్పులిచ్చే వారు. కానీ, ఎప్పుడైతే రిజిష్టర్ ఫైనాన్స్ లు వడ్డీ వ్యాపారం లోకి వచ్చాయో అప్పటి నుంచి వడ్డీ వ్యాపారులకు ఇది ఓ వరంగా మారింది. ఈ మధ్యకాలంలో మనుషుల ఆలోచనల్లో వచ్చిన మార్పు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో సైతం వడ్డీకి డబ్బులు బాకీ ఇచ్చేందుకు చాలామంది వెనకాడుతున్నారు. అవసరానికి అప్పులు చేసి సమయానికి అప్పు తీర్చే మార్గం లేక ఎగ్గొట్టే వారూ లేకపోలేదు. వడ్డీ వ్యాపారుల బాధితుల్లో హైదరాబాద్ కు చెందిన టాలీవుడ్ కు చెందిన ఒక నిర్మాత కూడా ఉన్నారు. వ్యాపారుల వేధింపులు భరించలేక ఆ నిర్మాత ఓ న్యూస్ ఛానల్ సీఈఓ తో కలిసి నిజామాబాద్ కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ, పోలీసులు ఈ విషయంలో బాధిత నిర్మాతకు న్యాయం చేయకపోగా, మధ్యే మార్గం తో వారితోనే ఒప్పందం చేసుకుని గడువు తీసుకుని అప్పు చెల్లించాల్సిందిగా సూచించారు. వడ్డీ వ్యాపారులను పోలీసులు సైతం ఏమీ చేయలేరనే వాస్తవం తెలిసి సదరు నిర్మాత ఆస్తులమ్మి అప్పులు తీర్చాడు.

ముగ్గురు ఆత్మహత్య...

వడ్డీ వ్యాపారుల వేధింపుల కారణంగానే జక్రాన్ పల్లి మండలం అర్గుల్ కుంట రాజేష్ అలియాస్ ఇటుక బట్టి రాజేష్ (42) అనే యువరైతు అప్పులోళ్ళ వేధింపులు తట్టుకోలేక చెట్టుకురేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు ఆయన తీసుకున్న సెల్ఫీ వీడియో వ్యవస్థలోని లోపాలను కళ్లకు కట్టింది. కామారెడ్డిలో కూడా ఓ కుటుంబం వడ్డీ వ్యాపారుల వేధింపులకు బలైంది. తాజాగా ఓ కుటుంబం బాసర గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. అదృష్టవశాత్తు ఆ కుటుంబంలోని ఓ మహిళను స్థానికులు రక్షించినా, మిగతా సభ్యులు నీళ్లలో గల్లంతై మృతి చెందారు. చేసిన అప్పు తీర్చకపోతే ఆడవాళ్ల ఒంటి మీద బట్టలిప్పేస్తామని వడ్డీ వ్యాపారులు హెచ్చరించి, భయపెట్టడంతో ఆత్మాభిమానం దెబ్బ తిన్న ఆ కుటుంబం బతకడం చావడమే మేలనుకుంది. అందుకే ఆత్మహత్యే శరణ్యమని భావించి గోదావరి లో దూకేసింది. నిజామాబాద్ కు చెందిన ఓ పెట్రోల్ బంక్ వ్యాపారి కూడా కుటుంబంతో సహా విజయవాడలోని ఓ లాడ్జిలో ఆత్మహత్య చేసుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో దారుణా లున్నాయి. వీరంతా వడ్డీ వ్యాపారుల వేధింపులకు బలైన వారే.

# జూబ్లీ-షామీర్ పేట్ ఫ్లై ఓవర్ ను వెంటనే నిర్మించాలి

సికింద్రాబాద్: కంటోన్మెంట్ బోర్డ్ మీటింగ్ తరువాత మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీ బస్ స్టేషన్ నుంచి షామీర్పేట్ వరకు నిర్మించేటువంటి ఫ్లైఓవర్ వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం కానీ దాని పేరు మీద 60 మీటర్ల వెడల్పుతో అక్కడున్న షాపులు, ఇల్లు స్థలాలు పోగొట్టుకున్న వారి గురించి ఆలోచించడం లేదు. ఆ బాధితులకు వెంటనే కంపెన్సేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. అర్బన్ ఏరియాలో రోడ్లు నిర్మాణం జరుగుతున్నప్పుడు రైల్వే లైన్ దగ్గర, జంక్షన్ రోడ్ల దగ్గర బాగా డిస్టబెన్స్ అవుతుంది రేపటి రోజున మెట్రో రైలు కూడా నిర్మాణం అయ్యే ఆస్కారం ఉంది కాబట్టి ఆధునిక పద్ధతిలో నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల 330 కోట్ల విలువయే కంటోన్మెంట్ భూమి తీసుకుంటున్నారు కాబట్టి దానికి కంపెన్సేషన్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోతుంది కాబట్టి ఆ డబ్బును కేంద్రంలో జమ చేయకుండా మేము మాట్లాడతాం ఆ డబ్బును కంటోన్మెంట్ లోనే జమ చేస్తే ఇక్కడ అభివృద్ధి చేస్తామని కోరడం జరిగింది.

# 'ఆ సమయంలో అండగా నిలిచాడు'.. ఇంగ్లాండ్ ఆటగాడు బట్లర్‌పై చాహల్ ఎమోషనల్ పోస్టు



ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ మెగా వేలానికి ఉత్కంఠగా ఎదురుచూసిన ఆటగాళ్ల రిటెన్షన్ లిస్ట్ వచ్చేసిన సంగతి తెలిసిందే.

భారత స్టార్ స్పిన్నర్ యుజేంద్ర చాహల్ ను రాజస్థాన్ రాయల్స్ పెట్టుకోలేదు. ఆర్ఆర్ విడుదల చేసిన రిటెన్షన్ జాబితాలో ఇంగ్లాండ్ ఆటగాడు జోస్ బట్లర్ కూడా ఉన్నాడు. ఈ క్రమంలోనే బట్లర్‌ను ఉద్దేశిస్తూ.. చాహల్ ఎమోషనల్ పోస్టు పెట్టాడు.

బట్లర్ తనకు ఎంతో అండగా ఉన్నారని అందులో పేర్కొన్నాడు. "2022లో అతను నాకు కేవలం జోస్ బట్లర్‌గా మాత్రమే తెలుసు. కానీ, 2024లో అతడు నా జోస్ భాయ్‌గా మారాడు. కష్ట సమయంలో ఎంతో అండగా నిలిచాడు. ఈ విషయం చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు. అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నా. ఏదో ఒక రోజు తనతో కలిసి ఓపెనింగ్ చేస్తా" అంటూ యుజేంద్ర చాహల్ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా పోస్టు పెట్టాడు. వీరిద్దరికి సంబంధించిన వీడియోను పంచుకున్నాడు. ఇది కాస్త నెట్టింట వైరల్‌గా మారింది.

గత మూడేళ్లలో రాజస్థాన్ జట్టు రెండు సార్లు ప్లేఆఫ్‌లకు చేరుకోవడంలో వీరిద్దరూ కీలక పాత్ర పోషించారు. ఈ జట్టు ఫైనల్ వరకు వెళ్లింది. నాటి నుంచి నేటి వరకు వీరి స్నేహబంధం బలపడుతూ వచ్చింది. 2022 సీజన్‌లో బట్లర్ నాలుగు సెంచరీలతో సహా 863 పరుగులు చేశాడు. ఆర్ఆర్ తరపున గత మూడు సీజన్లలో చాహల్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అరుదైన ఘనత అందుకున్నాడు.

# రింకూ సింగ్‌కు న్యాయం చేస్తున్నామా..?

## బ్యాటింగ్ ఆర్డర్‌పై ఆకాశ్ చోప్రా ప్రశ్న



దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌ను భారత్ ఘనంగా ఆరంభించింది. శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో సఫారీలపై అద్భుత విజయాన్ని అందుకుంది.

అయితే, ఈ మ్యాచ్‌లో యువ బ్యాటర్ రింకూ సింగ్ ను ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు పంపించడంపై భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆశ్చర్యం వ్యక్తంచేశాడు. అతడి నైపుణ్యాలను టీమ్‌ఇండియా సరిగ్గా ఉపయోగించుకోవడం లేదని అభిప్రాయపడ్డాడు.

తన యూట్యూబ్ ఛానల్‌లో దీనిపై భారత జట్టు యాజమాన్యానికి ఆకాశ్ పలు ప్రశ్నలు సంధించాడు. "మనం రింకూకు న్యాయం చేస్తున్నామా? ఈ ప్రశ్న ఎందుకు అడుగుతున్నానంటే.. అతడిని మీరు జట్టులోకి తీసుకున్నారు. బంగ్లాదేశ్‌పైనా ఆడించారు. టాప్ ఆర్డర్‌లో పంపించినా.. పవర్ ప్లేలో బ్యాటింగ్ చేయించినా అతడు పరుగులు నమోదు చేశాడు. ప్రతిసారీ మంచి స్ట్రయిక్ రేట్‌తో అర్ధశతకం సాధిస్తూనే ఉన్నాడు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకుంటూనే ఉన్నాడు. అలాంటప్పుడు అతడిని నంబరు 4లో ఎందుకు పంపించకూడదు? నిన్నటి మ్యాచ్ లో అతడిని ఆరో స్థానంలో ఎందుకు పంపించాల్సి వచ్చింది? రింకూ కేవలం ఫినిషర్ మాత్రమే కాదు. గేమ్‌ను ఎలా మలుపు తిప్పాలో అతడికి తెలుసు. భారీ హిట్టింగ్‌లూ చేయగలడు" అని ఆకాశ్ చోప్రా వివరించాడు.

సంజు 2.0: ఆ సమయంలో వారిద్దరే అండగా నిలిచారు

దక్షిణాఫ్రికాతో తొలి టీ20లో ఆరో స్థానంలో వచ్చిన రింకూ సింగ్ కేవలం 10 బంతులు ఎదుర్కొని 11 పరుగులు చేశాడు. అతడిని టాప్ ఆర్డర్‌లో పంపిస్తే భారత్ స్కోరు మరింత పెరిగేదని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఇక, తొలి టీ20లో భారత్ 202 పరుగులు చేయగా.. ఆతిథ్య సఫారీ జట్టు 141 పరుగులకు ఆలౌట్ అయ్యింది. దీంతో 61 పరుగుల తేడాతో నెగ్గిన టీమ్ ఇండియా సిరీస్‌లో 1-0తో ఆధిక్యం సాధించింది. నవంబరు 10న రెండో టీ20 మ్యాచ్ జరగనుంది.

# సూర్య చెప్పిన ఒక్క మాటతో అంతా మారిపోయింది..

## శాంసన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్




అటాకింగ్‌కు కొత్త డెఫినిషన్ ఇస్తూ చెలరేగిపోయాడు సంజూ శాంసన్. బాదుడు అంటే ఇదీ అనేలా అతడి బ్యాటింగ్ సాగింది. ఉతుకుడే పనిగా పెట్టుకున్న స్టైలిష్ బ్యాటర్..

సౌతాఫ్రికా బౌలర్లను చీల్చిచెండాడాడు. ఆ జట్టుతో జరిగిన తొలి టీ20లో శాంసన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. సూపర్ సెంచరీతో మ్యాచ్‌ను వన్‌సైడ్ చేసేశాడు. నీళ్లు తాగినంత ఈజీగా ఫోర్లు, సిక్సులు కొడుతూ బ్యాటింగ్ ఇంత ఈజీనా అనిపించేలా ఆడాడు. ప్రత్యర్థి మీద మెరుపులా పడిన సంజూ.. భారీ షాట్లతో స్టేడియంలో తుఫాన్ సృష్టించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఈ టీమిండియా నయా హీరో కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కసిని పెంచింది హెడ్ కోచ్ గౌతం గంభీర్, టీమ్ మేనేజ్‌మెంట్‌తో పాటు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తనకు ఇచ్చిన ఎంకరేజ్‌మెంట్ వల్లే ఈ సక్సెస్ వచ్చిందన్నాడు సంజూ. బంగ్లాదేశ్ సిరీస్‌కు ముందు సూర్య తనతో మాట్లాడాడని.. వచ్చే ఏడు మ్యాచ్‌ల పాటు నువ్వే టీమ్‌కు ఓపెనర్‌వి అని హామీ ఇచ్చాడని తెలిపాడు. సారథి చెప్పిన ఆ ఒక్క మాట తనలో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపిందన్నాడు. అక్కడి నుంచి అంతా మారిపోయిందన్నాడు. తాను పరుగులు చేసినా, చేయకపోయినా.. సక్సెస్ అయినా, ఫెయిలైనా ఓపెనర్‌గా కంటిన్యూ చేస్తామని అష్యూరెన్స్ ఇచ్చారని వ్యాఖ్యానించాడు. ఇది తప్పక రాణించాలి, పరుగులు చేయాలనే కసిని పెంచిందన్నాడు సంజూ. కెప్టెన్ మాటలు తనకు కొండంత అండగా నిలిచాయన్నాడు.

ఆ సలహాలు పనిచేశాయి

'సూర్య భాయ్ లాంటి కెప్టెన్, గంభీర్ లాంటి సపోర్టివ్ కోచ్ ఉండటం ఎంతో కీలకం. నేను ఫెయిల్యూర్స్‌లో ఉన్నప్పుడు వాళ్లు నాకు అండగా నిలబడ్డారు. నేను క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు నాకు సాయం చేశారు. నాకు కాల్స్ చేసి మాట్లాడారు. నా బ్యాటింగ్ టెక్నిక్‌తో పాటు ఇతర అంశాల్లో ఎలా మెరుగవ్వాలో సలహాలు ఇచ్చి ముందుకు నడిపించారు. నేను స్పిన్ ఆడటంలో తడబడుతున్నానని సూర్య ఓ సూచన చేశాడు. కేరళలోని లోకల్ స్పిన్నర్లను పిలిపించి గట్టిగా ప్రాక్టీస్ చేయమన్నాడు. వాళ్లు నా మీద నమ్మకం ఉంచడం, సలహాలు ఇచ్చి ప్రోత్సహించడంతో నన్ను నేను ఇంప్రూవ్ చేసుకోవాలని అనుకున్నా. కష్టపడి బ్యాటింగ్‌లో మెరుగుపడ్డా. వాళ్లు నా మీద ఉంచిన నమ్మకానికి థ్యాంక్స్. ఇది నా కెరీర్‌కు బిగినింగ్‌గా భావిస్తున్నా. మరింత కష్టపడి దేశానికి మరిన్ని విజయాలు అందించేందుకు ప్రయత్నిస్తా' అని శాంసన్ చెప్పుకొచ్చాడు.

# 'హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించం'.. తేల్చేసిన పీసీబీ చీఫ్



ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీపై నెలకొన్న అనిశ్చితికి తెరపడడం లేదు. హైబ్రిడ్ మోడల్ లో టోర్నీ జరుగనుందని, భారత జట్టు మ్యాచ్‌లకు దుబాయ్ వేదిక కానుందనే ప్రచారం జోరందుకుంది.

దాంతో, చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై ఒకింత గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ స్పందించాడు. ఎట్టిపరిస్థితుల్లోనూ హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ జరిపేందుకు అంగీకరించబోమని నఖ్వీ తేల్చిపారేశాడు. చాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును పాకిస్థాన్‌కు పంపబోమని బీసీసీఐ స్పష్టం చేసిందని, టీమిండియా మ్యాచ్‌లకు దుబాయ్ వేదక కానుందని భారత మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి. దాంతో ఈ వార్తల్లో నిజం లేదని చెప్పేందుకు పీసీబీ చీఫ్ మీడియా ముందుకొచ్చాడు. శనివారం పీసీబీ ఆఫీసులో ఈ విషయంపై స్పష్టత ఇస్తూ నఖ్వీ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'గత రెండు నెలల నుంచి చాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు పాకిస్థాన్‌కు టీమిండియా వెళ్లడం లేదు అనే వార్తలు భారత మీడియాలో చాలా వస్తున్నాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**